


SHIVA SURYA TELUGU DAILY
# శివసూర్య
RNI APTEL : 2023/88704
తెలుగు దిన పత్రిక

శివసూర్య
విలేకర్లు కావలెను
కర్నూలు జిల్లా, నంద్యాల జిల్లాల నుండి విడుదలవుతున్న సంచలన సమాచార దినపత్రిక శివసూర్య తెలుగు దినపత్రికలో పని చేయుటకు అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు, ఆర్సీ ఇంచార్జ్లు & మండల విలేకర్లు కావలెను.
ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి.
ఎడిటర్ : బి. శివరాముడు
9494741301, 9346185399.

కర్నూలు సంపుటి : 03, సంచిక : 279 చీఫ్ ఎడిటర్.. పేజిలు : 08, వెల రూ. 2రూ/ శుక్రవారం - 19 - జూన్ - 2026
Published From Kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor,, Kadapa, Anantapuram, Hyderabad

## ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిపై కూటమి ప్రభుత్వం
# సరికొత్త వ్యూహాంకి సిద్ధం
## పర్యావరణ రక్షణ కోసం 'కోస్తా గ్రీన్ బెల్ట్'

- ★తీర ప్రాంతాల్లో హరిత వలయాలు.. 'కోస్తా గ్రీన్ బెల్ట్'పై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కీలక సమీక్ష
- ★గ్రీన్ జోన్స్ ఏర్పాటు చేయడం ద్వారా సముద్రపు కోతను అడ్డుకోవచ్చన్న పవన్
- ★స్థానిక ప్రజలను కూడా భాగస్వాములను చేయాలని సూచన



అమరావతి: ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిపై కూటమి ప్రభుత్వం సరికొత్త వ్యూహాలతో స్పీడ్ పెంచింది. రాజధాని అమరావతి నిర్మాణంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా మిగతా 2 లో



## అనాథ పిల్లలకూ 'తల్లికి వందనం'

**మంత్రి నారా లోకేశ్ కీలక ఆదేశాలు**

- ●పీఎంశ్రీ నిధుల వినియోగంలో దేశంలోనే ఏపీకి అగ్రస్థానం
- ●కేజీబీవీ హాస్టళ్లలో విద్యార్థినులందరికీ బంక్ బెడ్లు ఏర్పాటు చేయాలని ఆదేశం
- ●అమెజాన్, ఫ్లిప్‌కార్ట్‌లలో తెలుగు అకాడమీ పుస్తకాల విక్రయానికి నిర్ణయం
- ●చదువులో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచన

## పాలనలో సాంకేతికతకు ప్రాధాన్యం.. గూగుల్‌తో భాగస్వామ్యం

- ●తప్పులు జరగకుండా యంత్రాంగం అంతా అప్రమత్తంగా ఉండాలి



- ●అధికారులు క్షేత్రస్థాయి పర్యటనలు చేయాల్సిందే..



**'ఇంటింటా యోగా' నినాదంతో**
## కార్యక్రమాలు చేపట్టాలి

**యోగాంధ్ర-2026: రాష్ట్రవ్యాప్తంగా కోటి మంది రిజిస్ట్రేషన్..**

- సీఎం సమీక్షలో కీలక ఆదేశాలు
- యోగాంధ్ర-2026 ఏర్పాట్లపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఉన్నతస్థాయి సమీక్ష
- జూన్ 21న జరిగే వేడుకలకు రాష్ట్రవ్యాప్తంగా కోటి మందికి పైగా రిజిస్ట్రేషన్లు
- విజయవాడలో జరిగే ప్రధాన కార్యక్రమంలో పాల్గొననున్న సీఎం, యోగా గురు బాబా రామ్‌దేవ్

అమరావతి: అంతర్జాతీయ యోగా దినోత్సవం (జూన్ 21) సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'యోగాంధ్ర-2026' కార్యక్రమ ఏర్పాట్లపై ముఖ్యమంత్రి మిగతా 2 లో



## ఈ-కేబినెట్ విధానానికి తెలంగాణ ప్రభుత్వం
# గ్రీన్ సిగ్నల్

- ప్రస్తుతం ఉత్తరాఖండ్ లో అమలులో ఉన్న ఈ-కేబినెట్ విధానం
- ఈ విధానం కోసం రూ. 2 కోట్ల వ్యయంతో ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌ను అభివృద్ధి చేస్తున్న వైనం
- ట్యాబ్‌లు, కంప్యూటర్ల ద్వారా ఎజెండాలు, ఫైల్స్ పరిశీలించే వెసులుబాటు

## "రాష్ట్రంలో ధాన్యం పండించే రైతులను కేంద్రంలోని భాజపా ప్రభుత్వం ఇబ్బందులకు గురిచేస్తోంది
## మేలుజాతి సన్నరకాలకు ప్రోత్సాహం

**వ్యవసాయం లాభదాయకం కావాలి**

- ★మంత్రివర్గ ఉపసంఘ సమావేశంలో భట్టి
- ★ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా కొనుగోళ్లను తగ్గిస్తూ ఇబ్బంది పెడుతోంది
- ★ఉపసంఘ సమావేశంలో మాట్లాడుతున్న భట్టి. చిత్రంలో తుమ్మల, ఉత్తమ్



హైదరాబాద్: వ్యవసాయం లాభదాయకం కావాలని.. రైతులు ఆర్థికంగా ఎదగాలని.. పేదలు సన్నబియ్యం తినాలని.. జాతీయంగా, అంతర్జాతీయంగా డిమాండ్ ఉన్న 7 మేలుజాతి సన్న రకాల సాగును ప్రజాప్రభుత్వం ప్రోత్సహిస్తోందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. వీటిద్వారా వరి సాగులో తెలంగాణ రాష్ట్రం మరింత ముందుకు వెళుతుందని వివరించారు. సచివాలయంలో వ్యవసాయ ఉత్పత్తి, ధాన్యం కొనుగోలు కార్యకలాపాలు, నిల్వ సదుపాయాలు, వానాకాలం సాగుపై భట్టి అధ్యక్షతన మంత్రివర్గ ఉపసంఘ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఉపసంఘ సభ్యులైన మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, మిగతా 2 లో



## కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీతో రాజీపడే ప్రసక్తే లేదు

**కేసీఆర్ తిరిగి పార్టీలోకి ఆహ్వానిస్తే...: కవిత సమాధానం ఏమంటే?**

బీఆర్ఎస్ ఒక ముగిసిన అధ్యాయమని, ఆ పుస్తకాన్ని తాను మూసేశానని వ్యాఖ్య

జీవితంలో కొన్నిసార్లు పేజీలు తిప్పాలి, మరికొన్నిసార్లు పుస్తకాలనే మూసివేయాలి

హైదరాబాద్: తన తండ్రి, బీఆర్ఎస్ అధినేత కే చంద్రశేఖర్ రావుతో గానీ, ఆ పార్టీతో గానీ తిరిగి కలిసే ప్రసక్తే లేదని మిగతా 2 లో

## "తిట్టడం నాకూ తెలుసు. నాకు విజ్ఞత, సంస్కారం ఉన్నాయి

- ●నా ఎత్తుతో మీకేం పని? పిల్లల ముందు ముఖ్యమంత్రిగా మాట్లాడాల్సిన మాటలు కావవి'



- ●"తిట్టడం నాకూ తెలుసు. నాకు విజ్ఞత, సంస్కారం ఉన్నాయి

## తిరుపతికి మరో ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థ..
## మంత్రి నారా లోకేశ్ సమక్షంలో ఎంవోయూ

**74 కోర్సులతో 10 వేల మందికి పైగా విద్యార్థులకు ఉన్నత విద్య**

- తిరుపతిలో జేఎస్ఎస్ మహావిద్యాపీఠం ఆఫ్-క్యాంపస్ ఏర్పాటు
- మంత్రి నారా లోకేశ్ సమక్షంలో ఏపీ ప్రభుత్వంతో ఒప్పందం
- ప్రాజెక్టు ద్వారా 20 వేలకు పైగా ఉద్యోగ, ఉపాధి అవకాశాల కల్పన



- ప్రతిష్ఠాత్మక నాక్ ఏ++ గుర్తింపు పొందిన జేఎస్ఎస్ విద్యాసంస్థ

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో నూతనంగా కొలువుదీరిన ప్రజాప్రభుత్వంలో విద్యా రంగం అభివృద్ధికి కీలక అడుగు పడింది. మిగతా 2 లో

## తెలంగాణలో ఈనెల 30న
# రైతు భరోసా నిధుల విడుదల

**ఖమ్మం జిల్లా మధిరలో నిర్వహించే బహిరంగ సభలో నిధులను సీఎం రేవంత్‌రెడ్డి విడుదల**

**వానా కాలం సాగుకు సంబంధించిన ఈ నిధులను 10 రోజుల్లో జమ చేయాలి**



హైదరాబాద్: రైతు భరోసా నిధులను ఈనెల 30న విడుదల చేయాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. ఖమ్మం జిల్లా మధిరలో నిర్వహించే బహిరంగ సభలో నిధులను సీఎం రేవంత్‌రెడ్డి విడుదల చేయనున్నారు. వానా కాలం సాగుకు సంబంధించిన ఈ నిధులను 10 రోజుల్లో జమ చేయాలని నిర్ణయించారు. సచివాలయంలో మంత్రులతో ప్రత్యేకంగా నిర్వహించిన సమావేశంలో పలు అంశాలపై సీఎం చర్చించారు. హైదరాబాద్ మెట్రో రైలు, ధాన్యం కొనుగోళ్లు, వీబీజీ రాంజీ పథకం, కేంద్ర ప్రభుత్వ వైఖరి తదితర అంశాలపై మంత్రులతో చర్చలు జరిపారు.

## బంగాళాఖాతంలోకి పాకిస్థాన్ జలాంతర్గాములు..
# 1971 యుద్ధం తర్వాత ఇదే మొదటిసారి!

బంగాళాఖాతంలో వ్యూహాత్మక ఉనికి కోసం పాకిస్థాన్ నౌకాదళం సన్నాహాలు



చైనా నుంచి కొనుగోలు చేసిన సరికొత్త హ్యాంగర్ క్లాస్ జలాంతర్గామి కరాచీకి చేరిక

రహస్యంగా తిరిగేలా, ఎక్కువ కాలం నీటిలో ఉండేలా అత్యాధునిక సాంకేతికత

బంగ్లాదేశ్, శ్రీలంక దేశాలతో సంబంధాలను వాడుకుంటూ భారత్‌కు సవాల్ విసిరే వ్యూహం

## గ్లోబల్ సౌత్ గొంతుకగా
# భారత్‌కు గుర్తింపు

జీ7లో సభ్యత్వం లేదు.. అయినా భారత్‌కు రెడ్ కార్పెట్ ఎందుకు?

ప్రపంచంలోనే అతిపెద్ద వినియోగదారుల మార్కెట్లలో ఒకటి

చైనాకు చెక్ పెట్టగలిగే వ్యూహాత్మక భాగస్వామిగా భారత్‌కు గుర్తింపు

వాతావరణ లక్ష్యాల్లో కీలక పాత్ర

స్వతంత్ర విదేశాంగ విధానంతో ప్రత్యేకత

ఢిల్లీ: ఒకప్పుడు ప్రపంచ ఆర్థిక, రాజకీయ నిర్ణయాలపై పశ్చిమ దేశాలదే పైచేయి ఉండేది. ఇప్పుడు పరిస్థితి మారుతోంది. జీ7లో సభ్యదేశం కాకపోయినా.. భారత్‌కు ప్రతి ఏడాది ప్రత్యేక ఆహ్వానం అందడం వెనుక ఇదే కారణమని విశ్లేషకులు చెబుతున్నారు. ప్రపంచ వేదికపై భారత్ ప్రభావం పెరగడంతో జీ7 దేశాలు మిగతా 2 లో



## కోసిగి, మంత్రాలయంలో అంగన్‌వాడీల తనిఖీ



మంత్రాలయం,శివసూర్య(ప్రతినిధి)జూన్ 18:జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ పీడీ పి.విజయ గురువారం నెగటివ్ పబ్లిక్ పర్సెప్షన్‌గా గుర్తించిన అంగన్‌వాడీ కేంద్రాలను తనిఖీ చేశారు.మంత్రాలయం నియోజకవర్గంలోని కోసిగి మండలం గొడగల్లు అంగన్‌వాడీ కేంద్రం, మంత్రాలయం మండలం వాగరూరు-3 అంగన్‌వాడీ కేంద్రాలను సిడిపిఓ రాజేశ్వరితో కలిసి సందర్శించి పనితీరును సమీక్షించారు. ప్రీ-స్కూల్ పిల్లల హాజరు, గర్భిణీలు, బాలింతలు, 3 ఏళ్లలోపు పిల్లల వివరాలు, పోషకాహార పంపిణీ, రికార్డుల నిర్వహణ పరిశీలించారు.కేంద్రాలకు హాజరు కాని పిల్లల తల్లిదండ్రులతో మాట్లాడి క్రమం తప్పకుండా పంపేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలని, రికార్డులు నవీకరించాలని, ప్రీ-స్కూల్ కార్యకలాపాలు మెరుగుపరచాలని కార్యకర్తలను ఆదేశించారు. నాణ్యమైన సేవలతో ప్రజల్లో సానుకూల అవగాహన పెంచాలని పేర్కొన్నారు.

## సూగురు-వగరూరు చెరువుకు గండి: కూటమి నిర్లక్ష్యంపై సీపీఐ ధ్వజం




మంత్రాలయం,శివసూర్య(ప్రతినిధి)జూన్ 18 :మంత్రాలయం మండలంలోని సూగురు, వగరూరు గ్రామాల దగ్గర ఉన్న చెరువుకు మూడు రోజుల క్రితం గండి పడిందని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు భాస్కర్ యాదవ్ తెలిపారు. గురువారం సీపీఐ నాయకుల బృందంతో కలిసి గండిపడిన ప్రాంతాన్ని ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా భాస్కర్ యాదవ్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తయినా చెరువుకు మరమ్మతులు చేపట్టలేదని విమర్శించారు. గత ప్రభుత్వ హయాంలో మరమ్మతులు చేయకపోవడంతో పాటు ప్రస్తుత కూటమి ప్రభుత్వం కూడా పట్టించుకోకపోవడం వల్లే గండి పడిందన్నారు. ఎల్ఎల్‌సీ అధికారుల పర్యవేక్షణ లోపంతో చెరువులోని నీరంతా వృథాగా పోయిందని, రైతులు ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.వెంటనే ప్రభుత్వం స్పందించి నిధులు మంజూరు చేసి శాశ్వత మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రైతులతో కలిసి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. చెరువుపై ఆధారపడిన ఆయకట్టు రైతులకు నష్టం జరిగిందని, ప్రభుత్వం నష్టపరిహారం ఇవ్వాలని కోరారు.

## రచ్చమర్రి ఆదర్శ మోడల్ స్కూల్ లో పాఠశాల 6వ తరగతి అడ్మిషన్లు: 22వ తేదీనే ఆఖరు




మంత్రాలయం,శివసూర్య( ప్రతినిధి)జూన్ 18:2026-27 విద్యా సంవత్సరానికి గాను మంత్రాలయం మండలం రచ్చమర్రిలోని మోడల్ స్కూల్ లో (పాఠశాల )6వ తరగతి ప్రవేశ పరీక్షలో ఉత్తీర్ణులై మొదటి విడత సెలెక్షన్ లిస్ట్‌లో ఎంపికైన విద్యార్థులు ఈ నెల 22వ తేదీలోగా తప్పనిసరిగా పాఠశాలలో చేరాలని ప్రిన్సిపాల్ అశోక్ నాయక్ తెలిపారు.ఒక ప్రకటనలో ఆయన మాట్లాడుతూ నిర్ణీత గడువులోగా చేరని విద్యార్థుల స్థానంలో రెండవ విడత సెలెక్షన్ లిస్ట్ రూపొందించి వెయిటింగ్ లిస్ట్‌లోని విద్యార్థులకు అవకాశం కల్పిస్తామన్నారు. కాబట్టి ఎంపికైన విద్యార్థుల తల్లిదండ్రులు ఈ విషయాన్ని గమనించి నిర్లక్ష్యం చేయవద్దని సూచించారు.ఆదర్శ పాఠశాలలో నాణ్యమైన విద్య, మెరుగైన వసతులు, ఉచిత భోజనం, వసతి సౌకర్యాలు ఉన్నాయని తెలిపారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అడ్మిషన్ కోసం విద్యార్థులు టీసీ, కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు, ఆధార్ కార్డు, ఫోటోలతో పాఠశాలకు రావాలని సూచించారు.

## నెగటివ్ పబ్లిక్ పర్సెప్షన్ అంగన్‌వాడీ కేంద్రాలను తనిఖీ చేసిన ప్రాజెక్టు డైరెక్టర్ పి. విజయ





కర్నూలు,శివసూర్య జూన్ 18:కర్నూలు జిల్లా మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ పి. విజయ జిల్లాలో నెగటివ్ పబ్లిక్ పర్సెప్షన్ గా గుర్తించబడిన అంగన్‌వాడీ కేంద్రాలను గురువారం తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కోసిగి మండలంలోని గొడగల్లు అంగన్‌వాడీ కేంద్రం, మంత్రాలయం మండలంలోని వాగరూరు-3 అంగన్‌వాడీ కేంద్రం, నందవరం మండలంలోని హాలహర్వి-2 అంగన్‌వాడీ కేంద్రం, గోనెగండ్ల మండలంలోని కున్నూరు-2 అంగన్‌వాడీ కేంద్రాలను సందర్శించి కేంద్రాల పనితీరు, లబ్ధిదారులకు అందుతున్న సేవలను సమీక్షించారు.తనిఖీల సందర్భంగా ప్రీ-స్కూల్ పిల్లల హాజరు, గర్భిణీలు, బాలింతలు, 6 నెలల నుండి 3 సంవత్సరాల లోపు పిల్లల వివరాలు, పోషకాహార పంపిణీ, రికార్డుల నిర్వహణ తదితర అంశాలను పరిశీలించారు. కేంద్రాలకు హాజరు కాని పిల్లల వివరాలను సేకరించి, తల్లిదండ్రులతో సంప్రదింపులు జరిపి పిల్లలను క్రమం తప్పకుండా అంగన్‌వాడీ కేంద్రాలకు పంపేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.అలాగే అర్హులైన గర్భిణీలు, బాలింతలు మరియు చిన్నారులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా చూడాలని, రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరించాలని, కేంద్రాలలో ప్రీ-స్కూల్ కార్యకలాపాలను మరింత మెరుగుపరచాలని అంగన్‌వాడీ కార్యకర్తలు మరియు సూపర్వైజర్లను ఆదేశించారు.అంగన్‌వాడీ కేంద్రాలపై ప్రజల్లో సానుకూల అవగాహన పెంపొందించేందుకు నాణ్యమైన సేవలు అందించాలని, బాలల పోషణ, ఆరోగ్యం మరియు ప్రాథమిక విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని ప్రాజెక్టు డైరెక్టర్ పి. విజయ సూచించారు.



# మంత్రాలయం నియోజకవర్గంలో కూటమి రెండేళ్ల పాలన: ?488.62 కోట్లతో అభివృద్ధి-సంక్షేమం











మంత్రాలయం,శివసూర్య(ప్రతినిధి)జూన్ 18 :కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా మంత్రాలయం నియోజకవర్గంలో విజయోత్సవ సభను టీడీపీ ఇంచార్జి ఎన్.రాఘవేంద్ర రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బీజేపీ జిల్లా అధ్యక్షురాలు గుడిసె కృష్ణమ్మ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాఘవేంద్ర రెడ్డి మాట్లాడుతూ రెండేళ్లలో నియోజకవర్గ అభివృద్ధి, సంక్షేమానికి మొత్తం ?488.62 కోట్లు ఖర్చు చేశామన్నారు. ఇందులో అభివృద్ధి పనులకు ?350 కోట్లు, సంక్షేమ పథకాలకు ?138.62 కోట్లు వెచ్చించి ప్రతి గ్రామంలో అభివృద్ధి ఫలాలు అందించామని తెలిపారు.టీడీపీ జిల్లా అధ్యక్షురాలు కృష్ణమ్మ మాట్లాడుతూ గత వైసీపీ పాలనలో ప్రజలు ఇబ్బందులు పడ్డారని, కూటమి ప్రభుత్వం ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటోందన్నారు. సొసైటీ చైర్మన్ ఎన్.రామకృష్ణ రెడ్డి మాట్లాడుతూ రాఘవేంద్ర రెడ్డి నిరంతరం అభివృద్ధికి కృషి చేస్తున్నారని, వైసీపీ వాళ్ళు విష ప్రచారం మానుకోవాలని హెచ్చరించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటుతామన్నారు.జనసేన ఇంచార్జి లక్ష్మన్న, బీజేపీ నేత విష్ణువర్ధన్ రెడ్డి, నరవ రమాకాంత్ రెడ్డి, కౌతాళం మండల అధ్యక్షులు సురేష్ నాయుడు, మార్కెట్ యార్డ్ చైర్మన్ నర్సిరెడ్డి, వెంకటపతి రాజు కూడా కూటమి పాలనపై హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో నరవ శశి రేఖ, ముత్తురెడ్డి, బసలదొడ్డి ఈరన్న, ఎదీ నాజ చైర్మన్ టిప్పుసుల్తాన్, నాలుగు మండలాల అధ్యక్షులు గోపాల్ రెడ్డి, పల్లెపాడు రామిరెడ్డి, బసలదొడ్డి మల్లికార్జున, సొసైటీ చైర్మన్లు నాడిగినేని అయ్యన్న, రాఘమ్మా, మారెప్ప, నర్సప్పతో పాటు అధిక సంఖ్యలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### ఎమ్మిగనూరులో కూటమి ప్రభుత్వ రెండేళ్ల సందర్భంగా నిర్వహించిన భారీ మోటార్ బైక్ ర్యాలీ,

## విజయోత్సవ సభలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ బీ.వీ. జయ నాగేశ్వర్ రెడ్డి












ఎమ్మిగనూరు, శివసూర్య, జూన్ 18:రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఎమ్మిగనూరు పట్టణంలో ఎమ్మెల్యే డాక్టర్ బీ.వీ. జయ నాగేశ్వర్ రెడ్డి గారి ఆధ్వర్యంలో విజయోత్సవ సభ ఘనంగా నిర్వహించబడింది.ఈ సందర్భంగా పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుండి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ, బీజేపీ, జనసేన నాయకులు, కార్యకర్తలతో భారీ మోటార్ బైక్ ర్యాలీ నిర్వహించారు. అన్నమయ్య సర్కిల్, శివ సర్కిల్, సోమప్ప సర్కిల్, శ్రీనివాస టాకీస్ సర్కిల్, మార్కెట్ యార్డ్ సర్కిల్, ఓం శాంతి సర్కిల్, స్టేట్ బ్యాంక్ సర్కిల్ మీదుగా కుర్నీ కళ్యాణ మండపం వరకు భారీ ఎత్తున ర్యాలీ సాగింది.అనంతరం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు గుడిసె కృష్ణమ్మ, ఎమ్మిగనూరు నియోజకవర్గ పరిశీలకులు ముని శేఖర్ రెడ్డి గారు, పట్టణ బూత్ పరిశీలకులు పోతురాజు రవికుమార్ గారు, బీజేపీ నియోజకవర్గ కో-కన్వీనర్ తొగట నరసింహులు గారు, జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి శ్రీమతి రేఖా గౌడ్ గార్లతో కలిసి ఎమ్మెల్యే డాక్టర్ బీ.వీ. జయ నాగేశ్వర్ రెడ్డి మూడు పార్టీల జెండాలను ఆవిష్కరించి, స్వర్గీయ నందమూరి తారకరామారావు గారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జ్యోతి ప్రజ్వలన చేసి “మా తెలుగు తల్లి” ప్రార్థనా గీతంతో సభను ప్రారంభించారు.ఈ సందర్భంగా గురజాలకు చెందిన ఎస్సీ నాయకులు పెద్ద కిషన్ గారి మృతికి సంతాపం తెలుపుతూ రెండు నిమిషాలు మౌనం పాటించారు.జిల్లా అధ్యక్షురాలు గుడిసె కృష్ణమ్మ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ హయాంలో ప్రజలు సుఖసంతోషాలతో జీవిస్తున్నారని, తెలుగుదేశం పార్టీ అన్ని వర్గాలకు సముచిత ప్రాధాన్యత కల్పిస్తోందని పేర్కొన్నారు.జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు భాస్కర్ల చంద్రశేఖర్ మాట్లాడుతూ స్వర్గీయ బి.వి. మోహన్ రెడ్డి గారి ఆశయాలను కొనసాగిస్తూ ఎమ్మెల్యే డాక్టర్ బి.వి. జయ నాగేశ్వర్ రెడ్డి ప్రజలకు అందుబాటులో ఉంటూ అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేస్తున్నారని కొనియాడారు.బీజేపీ నియోజకవర్గ కో-కన్వీనర్ తొగట నరసింహులు గారు మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో మహిళా సాధికారతకు పెద్దపీట వేయబడిందని, జన్ ధన్ పథకం ద్వారా మహిళలకు ఆర్థిక స్వావలంబన కల్పించారని అన్నారు.జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి శ్రీమతి రేఖా గౌడ్ గారు మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి, గ్రామీణ ప్రగతిలో కూటమి ప్రభుత్వం కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు.విజయోత్సవ సభను ఉద్దేశించి ఎమ్మెల్యే డాక్టర్ బీ.వీ. జయ నాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ “అగైన్... అగైన్... ఎన్డీఏ, నో అగైన్... వైసీపీ” అంటూ ప్రజల తీర్పుతో ఏర్పడిన కూటమి ప్రభుత్వం రెండేళ్లలో సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనతో కొత్త చరిత్ర సృష్టించిందన్నారు. సూపర్ సిక్స్ పథకాల అమలుతో పాటు తల్లికి వందనం, స్త్రీ శక్తి, దివ్యాంగ శక్తి, దీపం-2, అన్నా క్యాంటీన్లు, అన్నదాత సుఖీభవ, ఎన్టీఆర్ భరోసా, ఆటో డ్రైవర్ల సంక్షేమ కార్యక్రమాలు విజయవంతంగా అమలవుతున్నాయని తెలిపారు.చేనేత కార్మికులకు 200 యూనిట్లు, మరమగ్గాలకు 500 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నామని, డీఎస్సీ ద్వారా భారీ స్థాయిలో ఉద్యోగ నియామకాలు చేపట్టామని పేర్కొన్నారు. గాజులదిన్నె ప్రాజెక్టు ద్వారా తాగునీరు, సాగునీటి సరఫరాకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి సత్తా చాటాలని పిలుపునిచ్చారు.అనంతరం ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంపై బీఎల్ఏలు, బీఎల్ఓలతో సమన్వయం చేసుకుంటూ మై టిడిపి యాప్ ద్వారా ప్రతి ఓటరును ధృవీకరించి ఎన్యూమరేషన్ ఫారాలను అప్‌లోడ్ చేయాలని సూచించారు. అనంతరం కార్యకర్తలతో భోజన విందులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు గుడిసె కృష్ణమ్మ , జిల్లా ఉపాధ్యక్షులు భాస్కర్ల చంద్రశేఖర్ , జిల్లా కమిటీ సభ్యులు, బీజేపీ కో-కన్వీనర్ తొగట నరసింహులు, జనసేన ఇన్‌చార్జి రేఖా గౌడ్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ మాధవరావు దేశాయ్,నియోజకవర్గ పరిశీలకులు మునిశేఖర్ రెడ్డి, ఎమ్మిగనూరు పట్టణ బూత్ పరిశీలకులు పోతురాజు రవికుమార్ రాష్ట్ర కుర్ని కార్పొరేషన్ చైర్మన్ కామర్తి మిన్నప్ప, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కురువ మల్లయ్య,నందవరం మండల, అధ్యక్షులు ఖాసిం వలి, క్లస్టర్లు, యూనిట్, బూత్ కన్వీనర్లు, వ్యవసాయ సహకార సంఘ అధ్యక్షులతో పాటు కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## జర్నలిస్టుల పిల్లలకు ఉచిత విద్య కల్పించాలి - ఏపీడబ్ల్యూజేఎఫ్

వినతిపత్రం అందజేస్తున్న ఏపీడబ్ల్యూజేఎఫ్ తాలూకా కమిటీ నాయకులు



ఎమ్మిగనూరు, శివసూర్య,జూన్ 18రాష్ట్రంలోని ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో జర్నలిస్టుల పిల్లలకు ఉచిత విద్య అందించాలని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (ఏపీడబ్ల్యూజేఎఫ్) గౌరవ అధ్యక్షులు వి దేవేంద్ర మూర్తి, గిప్సన్, తాలూకా అధ్యక్షులు షబ్బీర్, కార్యదర్శి నాగరాజ్ నాయుడు డిమాండ్ చేశారు. గురువారం ఏపీడబ్ల్యూజేఎఫ్ తాలూకా కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మిగనూరు మండల విద్యాధికారి ఆంజనేయులకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్టులు ప్రజలకు సమాచారాన్ని చేరవేసే బాధ్యతాయుతమైన వృత్తిలో పనిచేస్తున్నప్పటికీ, వారి పిల్లల విద్యాభారం రోజురోజుకూ పెరుగుతోందని నాయకులు పేర్కొన్నారు. ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో జర్నలిస్టుల పిల్లలకు కనీసం 50 శాతం సీట్లను ఉచితంగా కేటాయించాలని కోరారు.రాష్ట్రవ్యాప్తంగా అనేక మంది జర్నలిస్టులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో, వారి పిల్లలకు నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ డిమాండ్‌పై ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏపీడబ్ల్యూజేఎఫ్ తాలూకా కమిటీ నాయకులు నరసింహులు, సోహెల్, సునీల్, రెహమాన్, సురేంద్ర, మురళి, మోషా, రాజు, విజయ్, లతీఫ్, ఖాదర్, బేగ్ రుక్మాన్, ఈరన్న, ఇలియాస్ తదితరులు పాల్గొన్నారు.

## జ్ఞాన భారతి పాఠశాలకు ప్రభుత్వ గుర్తింపు లేదు: ఎంఈఓ హెచ్చరిక



మంత్రాలయం,శివసూర్య(ప్రతినిధి)జూన్ 18: మంత్రాలయం గ్రామంలో కొత్తగా ఏర్పడిన జ్ఞాన భారతి పాఠశాలకు ప్రభుత్వ గుర్తింపు లేదని మండల విద్యాధికారి-1 భూషణ్ తెలిపారు. ఈ మేరకు బుధవారం ఆయన ఒక ప్రెస్ నోట్ విడుదల చేశారు.మంత్రాలయం గ్రామంలోని విద్యార్థుల తల్లిదండ్రులకు సూచిస్తూ గుర్తింపు లేని జ్ఞాన భారతి పాఠశాలలో తమ పిల్లలను చేర్పించవద్దని స్పష్టం చేశారు. కొందరు తల్లిదండ్రులు ఈ పాఠశాలలో పిల్లలను చేర్పించేందుకు మొగ్గు చూపుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు.గుర్తింపు లేని పాఠశాలల్లో విద్యార్థులను చేర్పిస్తే భవిష్యత్తులో వారికి ఇబ్బందులు తప్పవని హెచ్చరించారు. ఒకవేళ తల్లిదండ్రులు తమ పిల్లలను ఆ పాఠశాలలో చేర్పించినట్లయితే దానికి విద్యాశాఖ బాధ్యత వహించదని పేర్కొన్నారు. ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలల్లోనే పిల్లలను చేర్పించి వారి భవిష్యత్తును కాపాడుకోవాలని తల్లిదండ్రులకు ఎంఈఓ విజ్ఞప్తి చేశారు. గుర్తింపు లేని పాఠశాలలపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## బిజెపి ఎమ్మిగనూరు పట్టణ మహిళా మోర్చా అధ్యక్షురాలిగా మాధవిలత ఎన్నిక





ఎమ్మిగనూరు,శివసూర్య, జూన్ 18:కర్నూల్ జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు అక్కమ్మతోట రామకృష్ణ మరియు కర్నూలు జిల్లా భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చా అధ్యక్షురాలు సుజాత ఆదేశాల మేరకు ఎమ్మిగనూరు పట్టణ భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చా అధ్యక్షురాలుగా మాధవి లత ను ఎమ్మిగనూరు పట్టణ అధ్యక్షులు వాల్మీకి దయాసాగర్ అధ్యక్షతన ప్రకటించడం జరిగింది. వీరితోపాటు ఎమ్మిగనూరు నియోజకవర్గం దీూా-1కన్వీనర్ లలిత్ జైన్ గారు, సీనియర్ నాయకులు శివదాస్ గారు, ఎమ్మిగనూరు మండల అధ్యక్షులు కురువ బడేసాబ్ గారు, సీనియర్ నాయకులు రవికిరణ్, కిసాన్ మోర్చ రాష్ట్ర ఉపాధ్యక్షులు దీచీ ఈరన్న , నందవరం మండల కిసాన్ మోర్చా అధ్యక్షులు బోయ భీమయ్య గారు, 19 వార్డ్ శిల్పి భాస్కర్ , వెల్డింగ్ వెంకటేష్, ఎన్ గోపాల్ , ఉప్పర భంగి రాజేష్, పట్టణ ప్రధాన కార్యదర్శి చేనేత శివ, 25వ వార్డు ఇన్చార్జి మల్లీ, మహిళా మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలు పద్మావతి, గాంధీ నగర్ అయ్యా ,నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## నందవరంలో జనసేన పార్టీ జెండా ఆవిష్కరించిన రేఖ గౌడ్



నందవరం,శివసూర్య,జూన్ 18:నందవరం మండల కేంద్రంలో గత రెండు మూడు నెలల నుండి జనసేన పార్టీ జెండా ఆవిష్కరణ కోసం జనసేన పార్టీ కార్యకర్తలు ఎదురుచూస్తూ ఉన్నారు.. అందులో భాగంగానే ఎమ్మిగనూరు జనసేన పార్టీ ఇంచార్జ్ శ్రీశైలం ట్రస్ట్ మెంబర్ రేఖ గౌడ్,నందవరం మండల జనసేన పార్టీ కన్వీనర్ సి. ఎల్లప్ప ఆధ్వర్యంలో గురువారం జనసేన పార్టీ జెండాను జనసేన పార్టీ ఆధ్వరంలో జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ ఇంచార్జ్ రేఖ గౌడ్ మాట్లాడుతూ నియోజకవర్గంలో 10 గ్రామంలో పార్టీని బలోపేతం చేస్తామని అందులో భాగంగానే 10 గ్రామంలో జనసేన పార్టీ జెండాను ఆవిష్కరిస్తామని తెలిపారు. అలాగే జనసేన పార్టీ కార్యకర్తకు పార్టీ తరఫున గాని కూటమి తరఫున గాని ఎల్లవేళలా అందుబాటులో ఉండి కార్యకర్తలకు సేవ చేసి జనసేన పార్టీని బలోపేతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలోఈ జనసైనికులు చంద్ర, అంజి, బంగారి, అదిల్, ఇర్ఫాన్, తిమ్మప్ప, రామాంజినేయులు, రామలింగడు, ఉపేంద్ర, ఇసాక్, రాముడు, చిన్న ఈరన్న, భాస్కర్, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## జూన్ 24న జిల్లాలో ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలి

జొన్నగిరి జియో మైసూర్ గోల్డ్ మైన్స్ సందర్శన -- బహిరంగసభకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి



కర్నూలు,శివసూర్య,జూన్ 18: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ నెల 24న కర్నూలు జిల్లాలో పర్యటించనున్న నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి ఆదేశించారు.గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులతో జిల్లా



కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి తొలుత హెలిప్యాడ్‌కు చేరుకుని జొన్నగిరిలోని జియో మైసూర్ గోల్డ్ మైన్స్‌ను సందర్శిస్తారని తెలిపారు. ఇందులో భాగంగా భూమిపూజ, బంగారం పంపిణీ కార్యక్రమం, ప్లాంట్ పరిశీలన అనంతరం బహిరంగ సభలో పాల్గొంటారని వివరించారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ఎటువంటి లోపాలు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. హెలిప్యాడ్, రహదారులు, బారికేడింగ్, పార్కింగ్ ఏర్పాట్లను రోడ్లు మరియు భవనాల శాఖ అధికారులు పూర్తి చేయాలని ఆదేశించారు. తాగునీరు, నిరంతర విద్యుత్ సరఫరా, ఇంటర్నెట్, పారిశుధ్యం, లైటింగ్, సౌండ్ సిస్టమ్, ఎల్ఈడీ స్క్రీన్లు, మొబైల్ టాయిలెట్లు, మెడికల్ క్యాంప్‌లు, తదితర ఏర్పాట్లను సంబంధిత శాఖల అధికారులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అలాగే వ్యవసాయ రంగానికి సంబంధించి పీఎండీఎస్, డ్రిప్ ఇరిగేషన్, జలధార-జలహారతి, స్వచ్ఛాంధ్ర--స్వర్ణాంధ్ర, డి ఆర్ డి ఏ, స్కిల్ డెవలప్మెంట్ తదితర కార్యక్రమాల ద్వారా సాధించిన విజయాలను ప్రతిబింబించేలా ప్రదర్శన స్టాల్స్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రొటోకాల్ నిబంధనలకు అనుగుణంగా వీవీఐపీ, వీఐపీ అతిథుల కోసం ప్రత్యేక సీటింగ్ ఏర్పాట్లు చేయాలని, భద్రతా చర్యలను మరింత కట్టుదిట్టం చేయాలని సూచించారు. సమావేశానికి వచ్చిన ప్రజలకు భోజనం ఏర్పాట్లలో లోపం లేకుండా చూడాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.సమావేశంలో జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్, జిల్లా రెవెన్యూ అధికారి వెంకట నారాయణమ్మ, పత్తికొండ ఆర్డీవో ఓబులేసు, కర్నూలు ఆర్డీవో సందీప్ కుమార్, ఆదోని ఇంచార్జి సబ్ కలెక్టర్ మధుసూదన్ రెడ్డి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## గాజులపల్లిలో వినూత్న ఉద్యాన పంటల సాగుపై కలెక్టర్ పరిశీలన

అధిక ఆదాయాన్ని అందించే హార్టికల్చర్ పంటల వైపు రైతులు మళ్లాలి

నీటి సంరక్షణకు ఫామ్ పాండ్లు, ఆధునిక సాగు విధానాలను విస్తృతంగా అమలు చేయాలి



నంద్యాల,శివసూర్య,జూన్ 18: జిల్లాలో ఉద్యాన పంటల విస్తీర్ణాన్ని పెంపొందించడంతో పాటు రైతుల ఆదాయాన్ని అధికం చేసే వినూత్న సాగు విధానాలను ప్రోత్సహించేందుకు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గణియా గురువారం మహానంది మండలం గాజులపల్లి గ్రామంలో పలు ఉద్యాన పంటల తోటలను సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఉద్యానవన శాఖ అధికారులతో కలిసి రైతులు అనుసరిస్తున్న ఆధునిక సాగు పద్ధతులు, నీటి సంరక్షణ చర్యలు, అంతర పంటల సాగు విధానాలపై వివరాలు తెలుసుకున్నారు.గ్రామానికి చెందిన రైతు హుస్సేన్ రెడ్డి సాగు చేస్తున్న గులాబీ తోటను కలెక్టర్ పరిశీలించారు. సుమారు నాలుగు ఎకరాల్లో సాగవుతున్న ఈ తోటలో పీఎండీఎస్ (ప్రవీణా) మరియు మల్చింగ్ పద్ధతులను అమలు చేయడం ద్వారా నేలలో సేంద్రీయ కార్బన్ శాతం పెరిగి నాణ్యమైన దిగుబడులు సాధిస్తున్నట్లు రైతు వివరించారు. ఈ తోటలో 'అర్కా సవి' అనే కొత్త రకం గులాబీ వెరైటీని సాగు చేయడం విశేషమని ఉద్యానశాఖ అధికారులు తెలిపారు. అలాగే డ్రిప్ ఇరిగేషన్ విధానంలో బంతి పంట సాగును కూడా కలెక్టర్ పరిశీలించారు.అనంతరం ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో లబ్ధి పొందిన కమ్యూనిటీ ఫామ్ పాండ్‌ను పరిశీలించారు. సుమారు ఒక కోటి లీటర్ల నీటిని నిల్వ చేసుకునే సామర్థ్యం కలిగిన ఈ ఫామ్ పాండ్ నిర్మాణానికి ప్రభుత్వం రూ.7 లక్షల వరకు సబ్సిడీ అందించినట్లు ఉద్యానశాఖ అధికారులు వివరించారు. నీటి కొరత పరిస్థితులను ఎదుర్కొనేందుకు ఫామ్ పాండ్లు ఎంతో ఉపయోగకరమని కలెక్టర్ పేర్కొన్నారు. అలాగే అరటి తోటలో అమలు చేస్తున్న మల్టిపుల్ క్రాపింగ్ విధానాన్ని పరిశీలించారు. అరటి, ఆయిల్ పామ్ మరియు పీఎండీఎస్ విధానాల సమ్మేళనంతో అంతర పంటలను సాగు చేస్తూ రైతులు మెరుగైన ఆదాయం పొందుతున్న తీరును తెలుసుకున్నారు. గ్రామానికి చెందిన రైతులు లక్ష్మయ్య, మురళి సాగు చేస్తున్న తోటలను కూడా కలెక్టర్ సందర్శించారు. అక్కడ మామిడి, అవకాడో, అరటి పంటలను సమ్మిళితంగా సాగు చేస్తున్న విధానాన్ని పరిశీలించారు. అవకాడోలో తొలిసారిగా సాగు చేస్తున్న 'బల్బ్' రకాన్ని పరిశీలించి దాని సాగు అవకాశాలపై కలెక్టర్ అధికారులతో చర్చించారు.ఈ సందర్భంగా తోటలో పెంచుతున్న మల్బరీ చెట్లను, తినదగిన మల్బరీ పండ్లను కూడా పరిశీలించి రైతుల ప్రయోగాత్మక సాగు విధానాలను అభినందించారు. అదేవిధంగా గాజులపల్లి గ్రామానికి చెందిన రైతు హుస్సేన్ తన పొలంలో చేపడుతున్న యాపిల్ సాగును పరిశీలించిన కలెక్టర్, స్థానిక పరిస్థితులకు అనుగుణంగా కొత్త పంటలను ప్రయోగాత్మకంగా సాగు చేస్తూ ఇతర రైతులకు ఆదర్శంగా నిలుస్తున్నందుకు ఆయనను కలెక్టర్ అభినందించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సాంప్రదాయ పంటలతో పోలిస్తే అధిక ఆదాయం అందించే ఉద్యాన పంటల సాగుపై రైతులు దృష్టి సారించాలని సూచించారు. జిల్లాలో కొత్త రకాల పంటల సాగును ప్రోత్సహిస్తూ రైతులకు అవసరమైన సాంకేతిక సహాయం అందించాలని ఉద్యానవన శాఖ అధికారులను ఆదేశించారు. అలాగే ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీలను సద్వినియోగం చేసుకుని రైతులు ఫామ్ పాండ్లు ఏర్పాటు చేసుకోవాలని, వాటి ద్వారా అత్యవసర పరిస్థితుల్లో లైఫ్ సేవింగ్ ఇరిగేషన్ అందించి పంటలను సంరక్షించుకోవచ్చని తెలిపారు. జిల్లాలో ఉద్యాన పంటల విస్తీర్ణాన్ని మరింత పెంచేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు.



## నందవరంలో తాగునీటి బావిని శుభ్రం చేయించిన పంచాయతీ అధికారులు




నందవరం,శివసూర్య,జూన్ 18:మండల కేంద్రమైన నందవరంలో గత కొన్ని రోజుల నుండి త్రాగునీరు పైపుల నుండి మురుగునీరు మరియు దుర్వాసన రావడంతో టిడిపి గ్రామ అధ్యక్షుడు భీమ శేఖర్ పంచాయతీ అధికారులకు తెలపడంతో అధికారులు వెంటనే స్పందించి గురువారం త్రాగునీరు బావిని బావిలో ఉండే బురదలు వ్యర్థాలను పూర్తిగా తొలగించారు. అలాగే గ్రామంలో మబ్బులలో ఉండే కాలనీలలో సీట్ లైన్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పంచత్ అధికారులు పంచాయతీ కార్మిక సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మిగనూరు ఇంటర్ బెటర్‌మెంట్ ఫలితాలలో నారాయణ జూనియర్ విద్యార్థులు హవా..!







ఎమ్మిగనూరు,శివసూర్య,జూన్ 18:కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు నియోజకవర్గం ఎమ్మిగనూరు పట్టణంలో మొదటి సంవత్సరం ఎంపీసీ విభాగంలో కె. రేఖా శ్రీ, కె. ఎం. సిరి చందన 470కి 467 మార్కులు సాధించి జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం, రాష్ట్ర స్థాయిలో ద్వితీయ స్థానం సాధించి కళాశాల ఖ్యాతిని రాష్ట్రవ్యాప్తంగా చాటారు. అనంతరం ఎం. కృష్ణ చైతన్య 470కి 466 మార్కులు, ఎస్. నందీశ్వర్ 470కి 465 మార్కులు, జి. ఎం. డి. షాహిద్ 470కి 464 మార్కులు, సి. కీర్తన 470కి 463 మార్కులు, ఎ. లిఖిత 470కి 463 మార్కులు, జి. మహేష్ కుమార్ 470కి 462 మార్కులు, యు. ఎం. కీర్తన 470కి 461 మార్కులు, డి. సఫ్వానా అఫ్షీన్ 470కి 461 మార్కులు, ఎ. ఎం. డి. ఇర్షాద్ 470కి 461 మార్కులు సాధించి విశేష ప్రతిభ కనబరిచారు.మొత్తం 15 మంది విద్యార్థులు 460 కంటే ఎక్కువ మార్కులు సాధించగా, 73 మంది విద్యార్థులు 400 కంటే ఎక్కువ మార్కులు సాధించడం విశేషం.బైపీసీ విభాగంలో ఎస్. అనీషా ఫలక్ 455కి 450 మార్కులు, జి. రీనా 455కి 444 మార్కులు సాధించి కళాశాల ప్రతిష్ఠను నిలబెట్టారు.ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విభాగంలో కె. దివ్యప్రియ రెడ్డి 1000కి 990 మార్కులు, జి. రాజ్యలక్ష్మి 1000కి 987 మార్కులు, కె. సౌమ్య 1000కి 984 మార్కులు సాధించారు. బైపీసీ విభాగంలో కె. అభినయ 1000కి 988 మార్కులు, ఎస్. సఫియా మహీన్ 1000కి 977 మార్కులు సాధించి ఉత్తమ ఫలితాలు నమోదు చేశారు.ఈ కార్యక్రమములో విద్యార్థి విద్యార్థినుల తల్లి దండ్రులను అభినందించారు. ప్రిన్సిపాల్, డీన్, ఏజీఎం, అధ్యాపకులు , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి కార్యకర్త గృహప్రవేశంలో దేశాయి గురు రాజారావు



ఎమ్మిగనూరు, శివసూర్య జూన్ 28:పార్లపల్లి గ్రామంలోని బిజెపి ఓబీసీ మోర్చా ఎమ్మిగనూరు మండలం అధ్యక్షులు గురుమూర్తి నూతన గృహ ప్రవేశానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన దేశాయ్ నెట్వర్క్ అధినేత బిజెపి కర్నూలు జిల్లా అధికార ప్రతినిధి రాజ్ దేశాయ్ కి ఘనంగా స్వాగతం పలికారు.......ఈ కార్యక్రమంలో పాల్గొంటూ గురుమూర్తి కొత్త ఇంటి ప్రారంభోత్సవం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలు మరియు ఐశ్వర్యాలతో నిండిపోవాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తూ వారికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.....ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ కర్నూలు జిల్లా మాజీ ఉపాధ్యక్షులు మరియు ఎమ్మిగనూరు నియొజకవర్గం సినియర్ నాయకులు బిఎల్ నారాయణ, ఎమ్మిగనూరు పట్టణ ఉపాధ్యక్షులు గాజుల సురేంద్ర, బిజెపి కార్యకర్త పార్లపల్లి రామకృష్ణ, నందవరం మండలం మాజీ సర్పంచ్ రామన్న గౌడ్, బిజెపి పార్టీ నందవరం మండలం ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు కల్లెల శివ, ఆది ఆంధ్ర స్కూల్ చైర్మన్ పి.శివ, సోషల్ మీడియా కన్వీనర్ దండు వీరేష్ మరియు బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు....

## గృహప్రవేశం కు హాజరైన ఎమ్మెల్యే.





గట్టు (శివసూర్య ) గద్వాల నియోజకవర్గం గట్టు మండలం లోని మాచర్ల గ్రామంలో నూతన గృహప్రవేశాలకు ఎమ్మెల్యే శ్రీ బండ్ల కృష్ణమోహన్ రెడ్డి హాజరై ఇంటి యజమానికి హార్థిక శుభాకాంక్షలు తెలిపి కానుకను అందజేశారు.ఈ కార్యక్రమంలోనర్పంచుల సంఘం అధ్యక్షులు రాజశేఖర్, సీనియర్ నాయకులు రామకృష్ణారెడ్డి, మాచర్ల మాజీ సర్పంచ్ సిద్ధ రామప్ప, మైనార్టీ నాయకులు అలీ, డాక్టర్ సురేష్, శ్రీనివాస రెడ్డి, రాజు గౌడ్, మండల యూత్ నాయకులు మహబూబ్, తదితరులు పాల్గొన్నారు. తదితరులు పాల్గొన్నారు.

## డి.డి.ఎన్.ఎస్ నూతన కమిటీ సమావేశం వైభవంగా నిర్వహణ -- రాష్ట్ర అధ్యక్షులు వాసుదేవ శర్మ ప్రశంసలు



పాలమూరు, శివసూర్య, జూన్ 18:ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ధూప దీప నైవేద్య అర్చక సంఘం (డి.డి.ఎన్.ఎస్) అధ్యక్ష, కార్యదర్శుల నూతన కమిటీ సమావేశం కన్నుల పండువగా ఘనంగా నిర్వహించబడింది. ఈ సమావేశాన్ని అత్యంత వైభవంగా నిర్వహించడం అభినందనీయమని, అన్ని జిల్లాలకు ఆదర్శంగా మహబూబ్‌నగర్ జిల్లా నిలుస్తుందని రాష్ట్ర అధ్యక్షులు వాసుదేవ శర్మ కొనియాడారు.అర్చకులలో ఐకమత్య భావం, సానుకూల ధోరణి పెంపొందాలని, ధూప దీప నైవేద్య అర్చక సంఘం మరింత బలోపేతం కావాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బసవరాజ్ శ్రీనివాసులు హాజరుకాగా, ఉపాధ్యక్షులు పొన్నాడ సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.అలాగే వివిధ జిల్లాల అధ్యక్షులు మరియు నాయకులు లక్ష్మీకాంత్ చార్యులు, జ్ఞానేశ్వర్, చక్రవర్తి చార్యులు, చంద్రశేఖర్, మహేష్, రవి, అశోక్ చార్యులు, రామ్ రెడ్డి, శేఖర్ స్వామితో పాటు వివిధ గ్రామాల అర్చకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ రాష్ట్ర ధూప దీప నైవేద్య అర్చక సంఘం అధ్యక్షులు దౌలతాబాద్ వాసుదేవ శర్మ ప్రత్యేక ధన్యవాదాలు, శుభాభివందనాలు తెలిపారు.

## తెలంగాణ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఆధ్వర్యంలో రక్త నమూనాల పరిశీలన



గద్వాల, శివసూర్య, జూన్ 18: తెలంగాణ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఆధ్వర్యంలో జోగులాంబ గద్వాల జిల్లా ఐజ మున్సిపాలిటీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రక్త నమూనాల పరిశీలన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా హెచ్ఐవి, హెపటైటిస్-బి, సిఫిలిస్ వంటి వ్యాధుల నిర్ధారణ కోసం ప్రత్యేకంగా రక్త నమూనాలను సేకరించి పరీక్షించారు. హెచ్ఐవి హైలైట్స్‌లో ఉన్న ఐదుగురికి రక్త నమూనాల పరిశీలన చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో హోప్ పీఐ ప్రోగ్రామ్ మేనేజర్ ఉదయ్ కుమార్, ఏఎన్ఎం ఆశా భారతి, ఓఆర్‌డబ్ల్యూ మనోహర్, అశోక్ తదితరులు పాల్గొన్నారు. ప్రజలు ఆరోగ్య పరీక్షలు చేయించుకుని జాగ్రత్తలు పాటించాలని నిర్వాహకులు సూచించారు.

# బాల్య వివాహ రహిత జిల్లాగా మార్చేందుకు సంకల్పం తీసుకుందాం

కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక.



నారాయణపేట జూన్ 18: నారాయణ పేటను బాల్య వివాహ రహిత జిల్లాగా మార్చేందుకు ప్రతి ఒక్కరూ నేటి నుంచి సంకల్పం తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక అన్నారు. జిల్లా అంటే అందమైన రోడ్లు, సుందరమైన భవనాలే కాదని, జిల్లాలో అక్షరాస్య త, బాలల హక్కులు, మహి ళా చట్టాలు, సంపూర్ణంగా అమలు చేయాల్సిన అవసరం ఉందని ఆమె తెలిపారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఎస్.ఆర్ గార్డెన్స్ లో జిల్లా మహిళాభివృద్ధి - శిశు సంక్షేమ సంక్షేమ శాఖ, బాలల సంరక్షణ విభాగం ఆధ్వర్యంలో బాల్య వివాహ నిషేధ చట్టం 2006 , లైంగిక నేరాల నుంచి బాలల రక్షణ చట్టం 2012 పై నారాయణ పేట ఐ సీ డీ ఎస్ ప్రాజెక్టు పరిధిలోని బాలల సంరక్షణ కమిటీ సభ్యులకు, ప్రజా ప్రతినిధులకు, సంబంధిత శాఖల అధికారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథు లుగా జిల్లా కలెక్టర్ ప్రియాంక, ఎస్పీ డాక్టర్ వినీత్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్య క్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ నా భవిష్యత్తు నా సంకల్పం అనే నినాదంతో ప్రారంభమైన ఈ కార్యక్రమం సాదారణమైనది కాదని, ఇక నుంచి గ్రామ, మండల, డివిజన్, జిల్లా స్థాయిలోనూ ఈ కార్యక్రమాలు కొనసాగు తాయని చెప్పారు.ఈ కార్య క్రమం ద్వారా మనం వేసే ప్రతీ అడుగు ఆడపిల్లందరూ చదువుకోవాలని, పెళ్ళీడు వచ్చాకే వివాహం చేసుకు నేలా క్షేత్ర స్థాయిలో అవ గాహన కల్పించడమే అని ఆమె స్పష్టం చేశారు. బాల్య వివాహాలు ఎక్కువ జరిగే జిల్లాగా మన జిల్లాకు పేరుం దని, మనం సంకల్పించు కుంటే ఆ పేరును చెరిపే యవచ్చని అన్నారు. ఒక ప్పుడు వితంతుల పెళ్లిళ్లు ఆశ్చర్యం కలిగించేలా ఉండే వని, కానీ ఇప్పుడు సాధార ణం అయ్యాయని తెలిపారు. కార్యక్రమానికి వచ్చిన వాళ్లం దరూ బాల్య వివాహాలను నిరోధించే అధికారం ఉన్న వాళ్లే నని, న్యాయ, చట్ట పరంగా ప్రోహిబిషన్ అధికా రులు అని అన్నారు. బాల్య వివాహాలను జరగక ముందే ఆపాలని, సమాచారం ఇవ్వాలన్నారు. ఒకవేళ బాల్య వివాహం జరిగిన విషయం చెప్పక పోయినా, బాల్య వివాహాన్ని ప్రోత్స హించినా రెండేళ్ల జైలు శిక్ష ఉంటుందని కలెక్టర్ తెలి పారు. జిల్లాలో నేటికి ఇంకా చాలా గ్రామాల్లో ప్రజలకు బాల్య వివాహాల నిరోధక చట్టం గురించి తెలియదని, ఇకపై అన్ని గ్రామాల్లో చట్టం పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ప్రచారం చేయా లని సంబంధిత అధికారు లను ఆమె ఆదేశించారు. ఇది మొదటి కార్యక్రమం అని, జిల్లా అంతటా ఇలాం టి అవగాహన కార్యక్రమాల ను నిర్వహిస్తారన్నారు. ఇక పై ఎక్కడైనా బాల్య వివాహం జరిగినట్లు రుజువైతే సంబం ధిత క్షేత్ర స్థాయి అధికారి నుంచి జిల్లా స్థాయి అధికారి వరకు సంజాయిషీ ఇవ్వాల్సి ఉంటుందని జిల్లా కలెక్టర్ చెప్పారు. గ్రామాల్లో సర్పం చులు కూడా బాల్య వివా హాలను అరికట్టాలనీ ఆమె సూచించారు. జిల్లాలో ఈ సంవత్సరం ఏ గ్రామంలో అయితే ఒక్క బాల్య వివా హం జరగకుండా అడ్డుకు న్న, అరికట్టిన సర్పంచులకు రాష్ట్రస్థాయిలో ఉత్తమ సర్పంచి గా అవార్డు ఇప్పిస్తా నని కలెక్టర్ సమావేశంలో ప్రకటించారు. బాల్య వివా హాల నిర్మూలనకు జిల్లా విద్యా శాఖ, జిల్లా గ్రామీ ణాభివృద్ధి సంస్థ అధికారు లు సమన్వయంతో పని చేసి జిల్లాలో డ్రాఫ్ అవుట్ పిల్లలు లేకుండా చూడాలని, అవస రమైతే ఉల్లాస్ కార్యక్రమం ద్వారా అయినా చదివించా లని, ఈ సంవత్సరం జిల్లాలో బాల్య వివాహాల సంఖ్య జీరో గా డిక్లేర్ చేసి రాష్ట్ర స్థాయిలో మన జిల్లా బాల్య వివాహ రహిత జిల్లాగా రికార్డు పొందాలని కలెక్టర్ పేర్కొన్నారు.జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ మాట్లాడుతూ బాల్య వివాహం నేరమని, 2006 లోనే చట్టం వచ్చింద ని, చట్టం అమలులోకి వచ్చి ఇరవై ఏళ్ళు అవుతున్నా నెలకో కేసు నమోదు కావడం దురదృష్టకరం అన్నారు. సంప్రదాయ మార్పు రాక పోతే చట్టాలున్నా వృథా అని అభిప్రాయ పడ్డారు. ముఖ్యం గా సరిహద్దు ప్రాంతాల్లో బాల్య వివాహాలు చేస్తున్నా రని, ఆడపిల్ల ను వేరే ఇంటికి తొందరగా పంపించాలనే ఆలోచన ధోరణి తల్లిదండ్రు లలో మారాలని ఎస్పీ తెలి పారు. డ్రాఫ్ అవుట్ అయిన ఆడపిల్లలకు బాల్య వివాహా లు చేస్తున్నారని, అందుకే డ్రాఫ్ అవుట్ పిల్లలను గుర్తిం చి పాఠశాలల్లో చేర్పించాలని ఆయన సూచించారు. నిరుపేదలైన తల్లిదండ్రులకు ఉపాధి కల్పించాలన్నారు. జిల్లాలో బాల్య వివాహాల నిర్మూలనకు అందరూ మిష న్ మోడ్ లో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో భాగంగా బాలల సంరక్షణ సలహాదారు డేవిడ్ రాజ్ , బాల్య వివాహ నిరోధక చట్టం, పోక్సో చట్టం గురించి అధికారులు, ప్రజాప్రతినిధు లకు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్ర మంలో జెడ్పీ సీ ఈ వో శ్రీనివాస్ రావు, డిఆర్డిఓ వెంకట్ రాములు, ఆర్డిఓ రమేష్, డీ డబ్ల్యు ఓ రాజేంద ర్ గౌడ్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జయ చంద్రమోహన్, సీడబ్లుసీ చైర్మన్ అశోక్ కుమార్, డీసీపీవో కరిష్మా, సీ డబ్ల్యు సీ కమిటీ సభ్యులు, తహ సిల్దారులు, ఎంపీడీవోలు, సిడిపిఓలు, సూపర్ వైజర్లు, ఎంపీ ఓలు, ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని సర్పం చులు, పంచాయతీ కార్యదర్శులు, వీ సీ పీ సీ లు, డీ సీ పీ వో బృందం, అంగన్ వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా "డయల్ యువర్ ఎమ్మెల్యే" కార్యక్రమం




ఖమ్మం - ప్రజలతో నేరుగా మాట్లాడి సమస్యల పరిష్కారానికి అధికారులను ఆదేశించిన సత్తుపల్లి ఎమ్మెల్యే డా. మట్టా రాగమయి దయానంద్సత్తుపల్లి, ప్రజా సమస్యలను నేరుగా తెలుసుకుని వేగవంతంగా పరిష్కరించాలనే లక్ష్యంతో సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ గారు గురువారం సత్తుపల్లి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుండి ఝఎ2చీవఒం ఆధ్వర్యంలో నిర్వహించిన "డయల్ యువర్ ఎమ్మెల్యే" కార్యక్రమంలో పాల్గొన్నారు.ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహించిన ఈ ప్రత్యేక కార్యక్రమంలో నియోజకవర్గంలోని వివిధ మండలాలు, గ్రామాలు మరియు పట్టణ ప్రాంతాలకు చెందిన ప్రజలు ఫోన్ ద్వారా నేరుగా ఎమ్మెల్యే గారితో మాట్లాడి తమ సమస్యలు, అభ్యర్థనలు, అభివృద్ధి అవసరాలను వివరించారు.ఈ సందర్భంగా ప్రజలు తాగునీరు, రోడ్లు, డ్రైనేజీ, విద్యుత్, ఇండ్ల పట్టాలు, రెవెన్యూ సమస్యలు, భూ వివాదాలు, పింఛన్లు, సంక్షేమ పథకాల అమలు, గృహ నిర్మాణాలు, విద్యా మరియు వైద్య రంగాలకు సంబంధించిన పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు.ప్రజల నుంచి వచ్చిన ప్రతి సమస్యను ఎమ్మెల్యే ఓర్పుగా విని, సంబంధిత శాఖల ఉన్నతాధికారులకు వెంటనే ఫోన్ ద్వారా సమాచారం అందించి సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. కొన్ని సమస్యలకు అక్కడికక్కడే పరిష్కార మార్గాలను సూచించగా, మరికొన్ని అంశాలపై పూర్తి వివరాలు సేకరించి త్వరితగతిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.అలాగే ప్రజలకు అందుబాటులో ఉండటం ప్రజాప్రతినిధుల బాధ్యత అని, ప్రజల సమస్యల పరిష్కారమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ' పేర్కొన్నారు. ప్రతి సమస్యను బాధ్యతగా తీసుకుని పరిష్కారం చూపేందుకు కృషి చేస్తామని, ప్రజలు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా నిర్భయంగా తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు."డయల్ యువర్ ఎమ్మెల్యే" కార్యక్రమానికి నియోజకవర్గ ప్రజల నుండి విశేష స్పందన లభించగా, ప్రజలతో నేరుగా మాట్లాడి సమస్యలను తెలుసుకునే అవకాశం కల్పించిన ఎమ్మెల్యే పలువురు అభినందించారు.ప్రజలకు అందుబాటులో ఉండే ప్రజా పాలనకు ఇది నిదర్శనమని, ఇలాంటి కార్యక్రమాలు ప్రజలకు మరింత చేరువయ్యే వేదికలుగా నిలుస్తాయని ఎమ్మెల్యే గారు తెలిపారు.

## సిద్దిపేటలో జూన్ 20న జాబ్ మేళా నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు

**ఐటీఐ, డిప్లొమా, డిగ్రీ అర్హత కలిగిన యువతకు శిక్షణతో పాటు ఉద్యోగాలు**

సిద్దిపేట, జూన్ 18:సిద్దిపేట జిల్లాలోని నిరుద్యోగ యువతకు శిక్షణతో పాటు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు జిల్లా ఉపాధికల్పన శాఖ ఆధ్వర్యంలో జూన్ 20న జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధికల్పన అధికారిణి డా. ఎం. ప్రియాంక తెలిపారు.ఈ జాబ్ మేళా ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు సిద్దిపేటలోని కోటిలింగాల సమీపంలోని సెట్విన్ ఇన్‌స్టిట్యూట్‌లో నిర్వహించబడుతుందని పేర్కొన్నారు. 18 నుంచి 35 సంవత్సరాల మధ్య వయస్సు కలిగి, ఐటీఐ, డిప్లొమా లేదా ఏదైనా డిగ్రీ అర్హత కలిగిన నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు.జాబ్ మేళాలో ఎంపికైన అభ్యర్థులకు శిక్షణ అందించిన అనంతరం హైదరాబాద్ మరియు సిద్దిపేట జిల్లాల్లోని వివిధ కంపెనీలలో ఉద్యోగ అవకాశాలు కల్పించబడతాయని తెలిపారు. జిల్లాలోని నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ భవిష్యత్తును మెరుగుపరుచుకోవాలని కోరారు.జాబ్ మేళాలో పలు సంస్థలు, కంపెనీలు పాల్గొననున్నాయని, అభ్యర్థులు తమ విద్యార్హతల ధ్రువపత్రాలు, ఆధార్ కార్డు, బయోడేటాతో హాజరు కావాలని సూచించారు.మరిన్ని వివరాల కోసం సంబంధిత సంస్థల ప్రతినిధులను సంప్రదించవచ్చని తెలిపారు.

## వైరా పోలీస్ స్టేషన్ ఖమ్మం...



ఖమ్మంరైతుల విశ్వాసాన్ని దెబ్బతీసే విధంగా వ్యవహరించే వ్యాపారులపై కఠిన చర్యలు తప్పవని వ్యవసాయ శాఖ ఏవో మంజూమ్ ఖాన్, వైరా ఎస్సై రామారావు తెలిపారు.వానాకాలం సీజన్ ప్రారంభం కావడంతో నకిలీ విత్తనాల విక్రయాలను అరికట్టడానికి వ్యవసాయ, పోలీస్ శాఖలు సంయుక్తంగా వైరా లోని తాడిపూడి లో ముమ్మర తనిఖీలు చెప్పట్టారు. విత్తన దుకాణాలు, గోదాములు, రవాణా కేంద్రాలపై ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఫర్టిలైజర్స్ అండ్ సీడ్స్ షాపులను సందర్శించి, విక్రయాల రికార్డులు, స్టాక్ వివరాలు, లైసెన్సులు, బిల్లుల నిర్వహణ, నిల్వల పరిస్థితులను క్షుణ్ణంగా పరిశీలించారు.రైతులకు విక్రయిస్తున్న విత్తనాలు, ఎరువులు ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ఉన్నాయా లేదా అనే విషయాన్ని ఆరా తీశారు. అలాగే ప్యాకెట్లపై ఉన్న వివరాలు, తయారీ తేదీలు, గడువు తేదీలు, కంపెనీ గుర్తింపు తదితర అంశాలను పరిశీలించారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ...రైతుల ప్రయోజనాల పరిరక్షణే లక్ష్యంగా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఈ తనిఖీలు ముమ్మరంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. వ్యవసాయ రంగం దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక వంటిదని, రైతుల కష్టార్జిత సంపాదనను దోచుకునే నకిలీ వ్యాపారులపై పోలీస్, వ్యవసాయ శాఖ ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు.వైరా పరిసర ప్రాంతాల రైతులు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు వినియోగించి అధిక దిగుబడులు సాధించాలని అధికారులు ఆకాంక్షించారు. రానున్న రోజుల్లో ఇలాంటి ఆకస్మిక తనిఖీలు కొనసాగుతాయని వెల్లడించారు.కార్యక్రమంలో ఏడిఏ పరిణశ్రీ పాల్గొన్నారు.

## పాలమూరురూరల్ పోలీస్ స్టేషన్ సి ఐ ని సస్పెండ్ చేయాలి.

-రఘువీర్ యాదవ్



నారాయణపేట జూన్ 18: మూడు రోజులుగా ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా వ్యాప్తంగా న్యాయవాదులు తమ విధులను బహిష్క రించి మహబూబ్నగర్ స్థానిక న్యాయవాది గాంధీ నాయక్ పట్ల చట్ట విరుద్ధంగా కోర్టు ముందస్తు అనుమతి లేకుండా కేసు బుక్ చేసి వేధింపులకు గురి చేస్తున్న మహబూబ్నగర్ రూరల్ పోలీస్ స్టేషన్ సిఐ గాంధీనీ వెంటనే సస్పెండ్ చేసి చట్టపరంగా చర్యలు తీసుకొవాలని కేంద్ర ప్రభుత్వ న్యాయవాది రఘువీర్ యాదవ్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.మహబూబ్నగర్ స్థానిక యువ న్యాయవాది నరేందర్ నాయక్ కు న్యాయం చేయాలనిఅన్నారు. ఎన్నో ఏళ్లుగా నిరంతర ఉద్యమాలు చేసి సాధించుకున్న అడ్వకేట్స్ ప్రొటెక్షన్ యాక్ట్ అమల్లోకి జూన్ 1 నుండి వచ్చిన 20 రోజుల లోగానే చట్టాన్ని చట్టపు నియమాలను తుంగలో తొక్కి కోర్టు అనుమతి లేకుండానే మహబూబ్నగర్ ఉమ్మడి జిల్లా కేంద్రంలో యువ న్యాయవాదికి వ్యతిరేకంగా ఎఫ్ఐఆర్ ఇష్యూ చేసి న్యాయవాదినీ మానసిక సంక్షోభానికి గురి చేశారని అన్నారు. సిఐ గాంధీనీ వెంటనే సస్పెండ్ చేసి ఈ విషయంలో సమగ్ర విచారణ జరిపించి అందుకు కారకులైన అతని సబర్డినేట్ ఎస్సై లపై కూడా చట్టపర మైన చర్యలు తీసుకోవాలని కోరారు.

## యశోద ఆస్పత్రిలో అత్యంత క్లిష్టమైన క్యాన్సర్ రోగులకు చికిత్స

**సీనియర్ కన్సల్టెంట్ రేడియేషన్ ఆంకాలజిస్ట్ డాక్టర్ ప్రదీప్ కుమార్ కారుమంచి....వెల్లడి**



హనుమకొండ జిల్లా ప్రతినిధి,జూన్(:హనుమకొండ వృద్ధులు, క్లిష్టమైన క్యాన్సర్ రోగుల చికిత్స కోసం భారతదేశంలోనే మొట్టమొదటి ఎంఆర్ ఎల్బీఎన్ఏసి ద్వారా 'హైపో ఆర్ట్' విధానాన్ని ప్రవేశపెట్టిన యశోద హాస్పిటల్స్ హైదరాబాద్, ఇండియా సరికొత్త విప్లవాత్మక సాంకేతికత హైపోఫ్రాక్షనేటెడ్ అడాప్టివ్ రేడియేషన్ థెరపీ విధానాన్ని అందుబాటులోకి తెచ్చింది అన్నారు. వృద్ధులకు, ఇతర తీవ్రమైన అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న క్లిష్టమైన క్యాన్సర్ రోగులకు చికిత్స అందించడంలో ఈ అత్యాధునిక సాంకేతికతను భారతదేశంలోనే మొట్టమొదటిసారిగా యశోద హాస్పిటల్స్ ప్రవేశపెట్టిందని తెలియజేశారు. అనంతరం యశోద హాస్పిటల్స్ హనంకొండ సీనియర్ కన్సల్టెంట్ రేడియేషన్ ఆంకాలజిస్ట్ డాక్టర్ ప్రదీప్ కుమార్ కారుమంచి మీడియాతో మాట్లాడుతూ వయస్సు పైబడటం లేదా ఇతర సంక్లిష్ట వైద్య చరిత్రలు ఉన్నప్పటికీ ఇప్పుడు క్యాన్సర్ అన్నారు. గతంలో వృద్ధులలో లేదా కు సమర్థవంతంగా చికిత్స చేయవచ్చని ఇతర తీవ్రమైన అనారోగ్యాలు ఉన్నవారిలో ముదిరిన క్యాన్సర్ కణితులకు చికిత్స చేయడం చాలా సవాలుతో కూడుకున్నదిగా తెలిపారు. సాంప్రదాయ దీర్ఘకాలిక రేడియేషన్ విధానాల వల్ల తీవ్రమైన దుష్ప్రభావాలు (సైడ్ ఎఫెక్ట్స్) వచ్చే ప్రమాదం గతంలోఎక్కువగా ఉండేది అన్నారు . ప్రస్తుతం క్లినికల్ ప్రాక్టీస్లోకి వచ్చిన ఈ ఐప్రోట్ ఆర్ట్ విధానం రోగులకు ఎంతోఉపశమనాన్ని కలిగిస్తోందని అన్నారు. దీని ద్వారా ప్రతి సెషన్లోనూ క్యాన్సర్ కణితిపై తక్కువ రోజుల్లోనే అత్యంత శక్తివంతమైన రేడియేషన్ మోతాదును అందించవచ్చు ఈ తెలిపారు. ఈ అధునాతన 'హైపో-ఆర్ట్' చికిత్సను సురక్షితంగా అందించడానికి డాక్టర్ కరుమంచి అత్యంత ఆధునికమైన ఎమ్మార్- ఎలఎన్ఏసి యంత్రాన్ని ఉపయోగిస్తున్నారు. ఈ సిస్టమ్ హై-ఫీల్డ్ ఎమ్మారై స్కానర్, లీనియర్ యాక్సిలరేటర్ల కలయికతో పనిచేస్తుందని తెలిపారు. గరిష్ట చికిత్సా ఫలితాలను పూర్తి రక్షణతో అందించడమే మా లక్ష్యం. హైఏఫ్రాక్షనేషన్ను భారతదేశపు మొట్టమొదటి ఎమ్మారై-గైడెడ్ అడాప్టివ్ విధానంతో జోడించడం ద్వారా, గతంలో సాధారణ చికిత్సలు తట్టుకోలేరని భావించిన వృద్ధులకు మరియు అడ్వాన్స్ స్టేజ్ క్యాన్సర్ రోగులకు కూడా మేము ఇప్పుడు విజయవంతంగా చికిత్స అందించి కొత్త ఆశలు కల్పిస్తున్నామని డాక్టర్ ప్రదీప్ కారుమంచి తెలిపారు.

## చిన్నకోడూరు, ఇబ్రహీంనగర్ పీహెచ్‌సీల్లో డీఎంహెచ్‌వో డా. ధనరాజ్ ఆకస్మిక తనిఖీలు

వర్షాకాల సీజనల్ వ్యాధుల నివారణ, మాతా-శిశు సంరక్షణ, పల్స్ పోలియో కార్యక్రమంపై ప్రత్యేక దృష్టి



సిద్దిపేట జూన్ 18:జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి (డీఎంహెచ్‌వో) డా. ధనరాజ్ చిన్నకోడూరు, ఇబ్రహీంనగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వైద్య సేవల నిర్వహణ, సిబ్బంది హాజరు, మందుల నిల్వలు, రోగులకు అందుతున్న సేవలను సిబ్బంది ద్వారా అడిగి తెలుసుకొని అనంతరం రికార్డులను పరిశీలించి పలు సూచనలు చేశారు.రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, ప్రతి మంగళవారం మరియు శుక్రవారం డ్రైడే పాటించే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలని, నీరు నిల్వ ఉండకుండా దోమల అభివృద్ధి చెందకుండా జాగ్రత్తలు చేపట్టాలని ఆదేశించారు. గ్రామస్థాయిలో డెంగ్యూ, మలేరియా, డయేరియా, ఫుడ్ పాయిజనింగ్, ఫైలేరియా, మెదడువాపు తదితర వ్యాధులు వ్యాప్తి చెందకుండా ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు. దోమల నివారణ చర్యలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని తెలిపారు.మాతా-శిశు సంరక్షణ కార్యక్రమంలో భాగంగా గర్భిణీ స్త్రీల నమోదుతో మొదలుకొని ప్రసవం జరిగేంత వరకు ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టాలని, అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సుఖప్రసవాలు జరిగేట్లట్లు చూడాలని, సి సెక్షన్ల ద్వారా ప్రసారాలు జరగకుండా ప్రవేట్ ఆసుపత్రులకు వెళ్లకుండా పర్యవేక్షణ నిర్వహించాలని సూచించారు. అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రతిరోజూ రక్త నమూనాలను సేకరించి టీ-హబ్‌కు పంపిస్తూ వాటిపై నిరంతర పర్యవేక్షణ నిర్వహించాలని ఆదేశించారు.ఈ నెల 28న నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, ఐదేళ్లలోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే అర్హులైన పిల్లలందరికీ సకాలంలో 100 శాతం వ్యాధి నిరోధక టీకాలు అందేలా చూడాలని పేర్కొన్నారు. అన్ని ఆరోగ్య కేంద్రాల్లో మందులను ఉండే విధంగా చూడాలని, ఆరోగ్య కార్యక్రమాల పనితీరును మెరుగుపరచి జిల్లాను ఆరోగ్య సేవల అమలులో రాష్ట్రంలో అగ్రస్థానంలో నిలిపేందుకు సిబ్బంది కృషి చేయాలని డీఎంహెచ్‌వో డా. ధనరాజ్ సూచించారు. విధుల్లో సమయపాలన తప్పనిసరిగా పాటించాలని, నిర్లక్ష్యం వహించే వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు ఐశ్వర్య, విజయ్ కృష్ణ, ఫార్మసీ ఆఫీసర్ ప్రభాకర్ ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.



## బ్రాహ్మణ పరిషత్ చైర్మన్‌కు పూర్ణకుంభ స్వాగతం పలికిన ఉమ్మడి జిల్లా అర్చక సంఘం నాయకులు



పాలమూరు, శివసూర్య, జూన్ 18: తెలంగాణ రాష్ట్ర తెలంగాణ రాష్ట్ర బ్రాహ్మణ పరిషత్ చైర్మన్, ధూప దీప నైవేద్య రాష్ట్ర అధ్యక్షులు వాసుదేవ శర్మ గారికి ఉమ్మడి జిల్లా అర్చక సంఘం అధ్యక్షులు లక్ష్మీకాంతాచార్యులు ఆధ్వర్యంలో పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో చక్రవర్తి చార్యులు, జ్ఞానేశ్వర్, చంద్రశేఖర్ తదితరులు మరియు వివిధ గ్రామాల అర్చకులు పాల్గొని పూల వర్షంతో అతిథులను ఆహ్వానించారు.అనంతరం జరిగిన సమావేశంలో అర్చకుల సంక్షేమం, వారి భవిష్యత్తు గురించి చర్చించారు. అర్చకులకు ప్రతినెల రూ.35,000 జీతభత్యాలు అందే విధంగా రాష్ట్ర ప్రభుత్వానికి తమ ద్వారా సమాచారం అందించి సహకరించాలని రాష్ట్ర అధ్యక్షులు వాసుదేవ శర్మను కోరారు.ఈ సందర్భంగా లక్ష్మీకాంతాచార్యులు మాట్లాడుతూ, రాబోయే రోజుల్లో అర్చకుల సంక్షేమం కోసం అనేక శుభ పరిణామాలు చోటుచేసుకుంటాయని, అర్చకుల హక్కుల సాధనకు సంఘం నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు.

## ఉమ్మడి మహబూబ్‌నగర్ అర్చక ఆత్మీయ సమావేశానికి హాజరైన అర్చకులకు ధన్యవాదాలు తెలిపిన చక్రవర్తి చార్యులు



గద్వాల, శివసూర్య, జూన్ 18:జోగులాంబ గద్వాల జిల్లా ధూప దీప నైవేద్య అర్చకులు అందరూ ఐకమత్యంతో పనిచేస్తూ సంఘాన్ని మరింత పటిష్టం చేయాలని జిల్లా అధ్యక్షులు ఆచార్య చక్రవర్తి చార్యులు పిలుపునిచ్చారు.ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా అర్చక ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాబోయే భవిష్యత్తులో అర్చకుల కలలు, కోరికలు నెరవేరాలంటే తప్పకుండా ఐకమత్యంతో ఉండాల్సిన అవసరం ఎంతో ఉందని పేర్కొన్నారు. సమావేశానికి విచ్చేసిన ప్రతి ఒక్క అర్చకులకు ధన్యవాదాలు తెలియజేస్తూ శుభాభివందనాలు తెలిపారు.రాష్ట్ర అధ్యక్షులు దౌలతాబాద్ వాసుదేవ శర్మ నాయకత్వంలో పనిచేస్తూ జోగులాంబ గద్వాల జిల్లాను ఆదర్శవంతంగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని గుర్తుచేశారు.అర్చకుల సంక్షేమం కోసం ఐకమత్యమే మహాబలమని, "జై అర్చక -- జై జై అర్చక" అంటూ నినదించాలని పిలుపునిచ్చారు. ప్రస్తుతం చాలీచాలని జీతాలతో కాకుండా ప్రతి నెల ?35,000 గౌరవ వేతనం సాధించేందుకు వాసుదేవ శర్మ నాయకత్వంలో కృషి చేసి సాధించి చూపుదామని ఈ సందర్భంగా ఆచార్య చక్రవర్తి చార్యులు స్పష్టం చేశారు.

## వికాస తరంగిణి డీ.డీ.ఎన్.ఎస్. ఆధ్వర్యంలో చాలీసా విష్ణు సహస్రనామం



జోగులాంబ, శివసూర్య జూన్ 18 గద్వాల జిల్లా అలంపూర్ తాలూకా ఐజ మున్సిపాలిటీ భరత్‌నగర్ కాలనీలో వికాస తరంగిణి సభ్యులు జిల్లా అర్చక సంఘం అధ్యక్షులు చక్రవర్తి చార్యుల స్వగృహంలో వికాస తరంగిణి, అర్చక సంఘం మరియు హెల్పింగ్ హాండ్స్ సభ్యుల ఆధ్వర్యంలో సామూహికంగా విష్ణు సహస్రనామ పారాయణం, ఆంజనేయ స్వామి దండకం పారాయణ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహించబడింది.ఈ సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీమహావిష్ణువు మరియు ఆంజనేయ స్వామి వారి నామస్మరణలో మునిగిపోయారు. ప్రతిరోజూ చక్రవర్తి చార్యుల స్వగృహంతో పాటు శ్రీలేఖ కిరాణం ప్రాంగణంలో కూడా ఆంజనేయ స్వామి దండకం, హనుమాన్ చాలీసా పారాయణ కార్యక్రమాలు నిరంతరంగా నిర్వహించబడుతున్నాయని నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా చక్రవర్తి చార్యులు మాట్లాడుతూ, విష్ణు సహస్రనామం, హనుమాన్ చాలీసా మరియు ఆంజనేయ స్వామి దండకం పారాయణం చేయడం వల్ల మానసిక ప్రశాంతత, ఆధ్యాత్మిక చైతన్యం, ధైర్యం మరియు దైవానుగ్రహం లభిస్తాయని పేర్కొన్నారు. భక్తులు నిత్యం భగవన్నామ స్మరణ చేయాలని, ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొని జీవితాన్ని ధన్యంగా మార్చుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వికాస తరంగిణి సభ్యులు, అర్చక సంఘం ప్రతినిధులు, హెల్పింగ్ హాండ్స్ సభ్యులు మరియు భక్తులు పాల్గొన్నారు.

## ఐదు రోజులు.. ఏపీ అంతటా వానలే వానలు



విశాఖపట్నం: ఐదు రోజులపాటు ఏపీ అంతటా వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ శాఖ వెల్లడించింది. తూర్పు విదర్భ నుంచి ఏపీ మీదుగా ద్రోణి కొనసాగుతుందని సముద్ర వాతావరణం అలజడిగా ఉండనుందని అధికారులు పేర్కొన్నారు. ఉత్తర కోస్తా తీరంలో ఐదు రోజులపాటు మత్స్యకారులు వేటకు వెళ్ళరాదని.. గడిచిన 24 గంటల్లో విజయనగరం జిల్లా వేపాడలో 9సెంమి అత్యధిక వర్షపాతం నమోదైందని ఐఎండీ తెలిపింది. మరోవైపు, భారతదేశంలో బలహీనమైన రుతుపవనాలకు కారణమయ్యే ఎల్‌నినో ప్రభావం ఖరీఫ్ సీజన్‌లో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ సహా 12 రాష్ట్రాలపై తీవ్రంగా ఉండే అవకాశం ఉందని కేంద్ర వ్యవసాయ శాఖ ప్రకటించింది. ఉత్తరప్రదేశ్ తమిళనాడు, కర్ణాటక, ఒడిశా, గుజరాత్, రాజస్తాన్, బిహార్, మధ్యప్రదేశ్, జార్ఖండ్, మహారాష్ట్రలపైనా తీవ్ర ప్రభావం ఉంటుందని పేర్కొంది. ఆయా రాష్ట్రాల్లో ఎల్ నినో ముప్పు తీవ్రతను తగ్గించడానికి సమన్వయంతో కూడిన చర్యలు చేపట్టాలని ఆదేశించింది. ఎల్ నినో ప్రభావం సాపేక్షంగా ఎక్కువగా ఉండే అవకాశం ఉన్న రాష్ట్రాల్లోని సంబంధిత జిల్లాల కలెక్టర్లు, వ్యవసాయ శాఖలు, కృషి విజ్ఞాన కేంద్రాలు, ఇతర విభాగాలతో సమన్వయ సమావేశాలను నిర్వహించాలని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ సూచించారు. ఖరీఫ్--2026 ఏర్పాట్లపై అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. వర్షపాతం తక్కువగా ఉన్న జిల్లాల్లో ముందస్తు అత్యవసర ప్రణాళికలు రూపొందించి అమలు చేయాలన్నారు. వర్షపాతం లోటును దృష్టిలో పెట్టుకొని పత్తి, పప్పుధాన్యాల సాగు విస్తీర్ణాన్ని పెంచాలని చెప్పారు. ఈ ఏడాదికి సంబంధించి 12 ఎల్ నినో ప్రభావిత రాష్ట్రాల్లోని 326 జిల్లాలకు అత్యవసర ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు అధికార వర్గాలు తెలియజేశాయి.

## చంద్రబాబు దుర్మార్గమైన పాలనకు త్వరలో ముగింపు : వైఎస్ జగన్



అమరావతి : ఏపీలో అన్యాయమైన పాలనను ప్రజలు భరిస్తున్నారని వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అన్నారు. త్వరలోనే చంద్రబాబు దుర్మార్గమైన పాలనకు ముగింపు పడుతుందని జోస్యం చెప్పారు. గురువారం వైసీపీ కేంద్ర కార్యాలయం తాడేపల్లిలో రంపచోడవరం నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రెండేళ్ల కూటమి పాలనలో అన్ని విధ్వంసమే కొనసాగుతుందని విమర్శించారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా రాష్ట్ర ప్రజలను మోసం చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రశ్నించే వారిపై కేసులు పెడుతున్నారని, రెడ్‌బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నారని ఆరోపించారు. చీకటి కొంతకాలమే ఉంటుంది. వెలుగు రాక తప్పదని వెల్లడించారు. మరో ఏడాదిన్నరలో తన పాదయాత్ర ప్రారంభమవుతుందని స్పష్టం చేశారు. ప్రజల తరుపున పార్టీ నాయకులు అండగా నిలబడాలని సూచించారు. పోలవరం ముంపు ప్రాంతాల్లో పరిహారం చెల్లింపుల్లో వివక్ష కొనసాగిస్తున్న ప్రభుత్వంపై పార్టీ పోరాడుతుందని వివరించారు. వైసీపీ హయాంలో చేపట్టిన అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ నేటి కూటమి పాలనలో జరుగుతున్న మోసాలను ప్రజలకు వివరించాలని పిలుపునిచ్చారు. వైసీపీ ఇచ్చిన హామీలలో 99శాతం అమలు చేసిన ఘనతను సొంతం చేసుకుందని పేర్కొన్నారు.

## మమతా బెనర్జీకి కోల్‌కతా హైకోర్టులో ఎదురుదెబ్బ.. ప్రతిపక్ష నేతగా రితబ్రతనే కొనసాగిస్తూ కోర్టు నిర్ణయం



**న్యూఢిల్లీ,:** టీఎంసీ అధినేత్రి, పశ్చిమ బెంగాల్ మాజీ సీఎం మమతా బెనర్జీకి కోల్‌కతా హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. టీఎంసీ రెబల్ నేత రితబ్రతా బెనర్జీని అసెంబ్లీలో ప్రతిపక్ష నేతగా గుర్తిస్తూ స్పీకర్ తీసుకున్న నిర్ణయాన్ని హైకోర్టు సమర్థించింది. ఇప్పటికిప్పుడు ఈ విషయంలో ఎలాంటి మార్పునకు ఆదేశించలేమని కోర్టు తెలిపింది. ఈ మేరకు కోల్‌కతా హైకోర్టు జడ్జి జస్టిస్ క్రిష్ణా రావ్ ఈ కేసుపై నిర్ణయం తీసుకున్నారు. టీఎంసీకి చెందిన ఎమ్మెల్యేలు చాలా మంది మమతకు, పార్టీకి వ్యతిరేకంగా తిరుగుబాటు చేసిన సంగతి తెలిసిందే. 64 మంది ఎమ్మెల్యేలు తిరుగుబాటు చేసి, తమ పార్టీ తరఫున రితబ్రతా బెనర్జీని అసెంబ్లీలో ప్రతిపక్ష నేతగా గుర్తించాలని బెంగాల్ స్పీకర్ రతింద్ర బోస్‌ను కోరారు. 90 మంది ఎమ్మెల్యేల్లో 64 మంది ఎమ్మెల్యేలు రితబ్రతకు మద్దతు ఇవ్వడంతో ఆయననే ప్రతిపక్ష నేతగా గుర్తిస్తూ స్పీకర్ నిర్ణయం తీసుకున్నారు. అయితే, తాము సూచించిన ఎమ్మెల్యేను కాకుండా.. స్పీకర్ తిరుగుబాటు ఎమ్మెల్యేను అసెంబ్లీలో ప్రతిపక్ష నేతగా గుర్తించడాన్ని సవాలు చేస్తూ మమతా బెనర్జీ కోల్‌కతా హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై తాజాగా జస్టిస్ క్రిష్ణా రావ్ ఆధ్వర్యంలోని బెంచ్ విచారణ జరిపింది. అసెంబ్లీ స్పీకర్ నిర్ణయంలో జోక్యం చేసుకోలేమని, ఇప్పటికిప్పుడు ప్రతిపక్ష నేతగా రితబ్రతను మార్చలేమని కోర్టు తెలిపింది. ఈ అంశంపై స్పందించాలని స్పీకర్‌తోపాటు, ప్రతివాదులకు నోటీసులు జారీ చేసింది. ఈ అంశంలో తమ స్పందన తెలియజేయాలని కోరింది. దీనిపై స్పందించిన ప్రతివాదులు.. తాము అఫిడవిట్ సమర్పించేందుకు మూడు వారాల గడువు కావాలని కోరారు. అయితే, కోర్టు రెండు వారాల సమయం ఇచ్చింది. అలాగే, తదుపరి విచారణ జూలై 28కి వాయిదా వేసింది. అప్పటివరకు పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ప్రతిపక్ష నేతగా రితబ్రతా బెనర్జీనే కొనసాగుతారని స్పష్టం చేసింది.

## క్షమాపణలు చెప్పిన తమిళనాడు గవర్నర్

చెన్నై: తమిళనాడు గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ అర్లేకర్ ఇవాళ ఆ రాష్ట్ర అసెంబ్లీని ఉద్దేశిస్తూ ప్రసంగించారు. ఆ సమయంలో ఆయన అనేక మంది తమిళ నేతల పేర్లను ఉచ్చరించారు. అయితే ఆ పేర్లు చదివే క్రమంలో ఆయన ఆ పేర్లను తప్పుగా పలికారు. దీని పట్ల క్షమాపణలు కోరుతున్నట్లు గవర్నర్ అర్లేకర్ తన ప్రసంగంలో పేర్కొన్నారు. తమిళ సిద్ధాంతకర్తలు, సామాజిక సంస్కర్తలను ఉద్దేశిస్తూ గవర్నర్ మాట్లాడారు. తన ప్రసంగంలో ఆయన కొందరి పేర్లను ప్రస్తావించారు. పెరియార్ ఈవీ రామస్వామి, కే కామరాజ్, రాణి వేలూ నచియార్, అంజలీ అమ్మల్ లాంటి ప్రముఖుల పేర్లను ఆయన చదివారు. అయితే ఆ ప్రసంగం చేస్తున్న సమయంలో కొన్ని పేర్లను గవర్నర్ అర్లేకర్ తప్పుగా ఉచ్చరించారు. వాస్తవానికి గోవా రాష్ట్రానికి చెందిన ఆయన తమిళ పేర్లను చదవడంలో కొంత ఇబ్బందిపడ్డారు. తన ప్రసంగంలోని ఓ పేరాను చదివిన తర్వాత ఆయన అకస్మాత్తుగా క్షమాపణలు చెప్పారు. నన్ను క్షమించండి, కొన్ని పేర్లను తప్పుగా చదివినట్లు పేర్కొన్నారు. మాజీ సీఎం అన్నాదురై ప్రసంగాలకు చెందిన వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ గవర్నర్ అర్లేకర్ తన ప్రసంగాన్ని ప్రారంభించారు. సమానత్వం, విముక్తి, సోదరభావం సూత్రాలపై ప్రజాస్వామ్యం నిలబడుతుందని అంబేద్కర్ చేసిన వ్యాఖ్యలను గవర్నర్ తన ప్రసంగంలో ప్రస్తావించారు.

# డీల్ ఓకే.. ఎట్టకేలకు శాంతి వీచికలు

**పశ్చిమాసియాలో యుద్ధం ముగింపు**
**శాంతి ఒప్పందానికి అమెరికా, ఇరాన్ ఓకే**
**19వ తేదీన ఒప్పందంపై సంతకాలు**
**తర్వాత వెనువెంటనే తెరుచుకోనున్న హార్మూజ్**
**ఎలాంటి సుంకాల్లేని నౌకల స్వేచ్ఛా వాణిజ్యానికి ఇరాన్, అమెరికా సమ్మతి**
**స్వాగతించిన ప్రపంచ దేశాలు**

ఇస్లామాబాద్/వాషింగ్టన్/టెల్ అవీవ్: దాదాపు 107 రోజులుగా హార్మూజ్ జలసంధి దిగ్బంధంతో నెలకొన్న అంతర్జాతీయ చమురు సంక్షోభానికి ముగింపు పలుకుతూ, పశ్చిమాసియాలో యుద్ధజ్వాలలను ఆర్పేస్తూ అమెరికా, ఇరాన్ చరిత్రాత్మక శాంతి ఒప్పందం కోసం సమష్టిగా ముందుకొచ్చాయి. పరస్పర షరతులకు సమ్మతి తెలుపుతూ జూన్ 19వ తేదీన శాంతి ఒప్పందంపై సంతకాలు చేయబోతున్నట్లు అటు అమెరికా, ఇటు ఇరాన్ ప్రకటించాయి. స్విట్జర్లాండ్‌లోని జెనీవా నగరంలో అమెరికా, ఇరాన్‌ల మధ్య సంతకాల కార్యక్రమాన్ని తమ ఆధ్వర్యంలో నిర్వహించబోతున్నట్లు పాకిస్తాన్ సోమవారం ప్రకటించింది. శాంతి ఒప్పందంలో ఏఏ వివరాలను పొందుపర్చబోతున్నారనే సమాచారం ఇంకా వెల్లడికాలేదు. ప్రపంచ మార్కెట్లపై యుద్ధకుంపట్లను రాజేసిన అగ్రరాజ్య అధ్యక్షుడు ట్రంప్ అమెరికా కాలమానంప్రకారం ఆదివారం రాత్రి ఇరాన్‌తో డీల్‌పై ప్రకటన చేశారు. ఈ మేరకు తన సొంత సామాజిక మాధ్యమం ట్రూత్‌సోషల్‌లో ఒక పలు పోస్టులు పెట్టారు. "ఇరాన్‌తో శాంతి ఒప్పందం కుదిరింది. అందరికీ అభినందనలు. ఇకపై ఎలాంటి సుంకాల్లేకుండా హార్మూజ్ తెరుచుకోబోతుంది. హార్మూజ్ వద్ద అమెరికా నావికాదళ దిగ్బంధాన్ని ఎత్తేస్తున్నాం. ప్రపంచ నౌకలకు ఇదే నా పిలుపు. ఇంజిన్లు స్టార్ట్ చేయండి. చమురు సరఫరాను సముద్రమార్గంలో ఉరకలెత్తించండి. గొప్పదైన ఈ ఒప్పందంలో పశ్చిమాసియాలో శాంతి, భద్రత నెలకొంటాయి. ఇరాన్‌తో ఒప్పందం కుదుర్చుకోవాలని గతంలో ఎంతో మంది అమెరికా అధ్యక్షులు ప్రయత్నించి విఫలమయ్యారు. తొలిసారిగా నేను శాంతి పవనాలు వీచేలా చేశా. శుక్రవారం సంతకాలు పూర్తయ్యాక హార్మూజ్ తెరుచుకుంటుంది. సముద్ర మందుపాతరల తొలగింపు ప్రక్రియ మొదలవుతుంది. హార్మూజ్ జలసంధికి ఇరువైపులా చమురు నౌకల రాకపోకలు ఆరంభమవుతాయి"అనిట్రంప్ తెలిపారు.

### 60 రోజుల సంప్రదింపుల వ్యవధి!

"ఇరు వైపుల ప్రతినిధి బృందాలు వచ్చాక శుక్రవారం స్విట్జర్లాండ్‌లో సంతకాలు చేస్తారు. అవగాహన ఒప్పందంపై సంతకాలు జరిగాక 60 రోజులపాటు సంప్రదింపుల వ్యవధి ఉంటుంది. యురేనియంను అత్యంత నాణ్యత స్థాయికి శుద్ధిచేయడం, ఇప్పటికే శుద్ధచేసిన యురేనియంను నిర్వీర్యంచేయడం, ఇరాన్‌పై ఆర్థిక ఆంక్షలు, రెండో దశ ఆంక్షలు, అంతర్జాతీయ ఆంక్షల ఎత్తివేతపై చర్చలు జరుగుతాయి"అని ఇరాన్ ఉప విదేశాంగ మంత్రి కాసిం ఘరిబాబాడీ వెల్లడించారు. మరోవైపు ఒప్పందానికి అంగీకరించిన అమెరికాకు పాకిస్తాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ కృతజ్ఞతలు తెలిపారు. మధ్యవర్తిత్వం వహించిన ఖతర్, తుర్కియే, సౌదీ అరేబియాలను షెహబాజ్ అభినందించారు.

### దాడి చేస్తే ప్రతిదాడి: ఇజ్రాయెల్

ఓవైపు శాంతి ఒప్పందానికి అమెరికా ముందడుగేస్తుంటే మిత్రదేశం ఇజ్రాయెల్ మాత్రం అదే యుద్ధధోరణిని మళ్లీ కనబర్చింది. "ఇరాన్ గనక మళ్లీ మాపై దాడులకు దిగితే మేం యుద్ధాన్ని కొనసాగిస్తాం. ఇప్పటిదాకా గాజా స్ట్రిప్, సిరియా, లెబనాన్‌లో మేం ఆక్రమించుకున్న సరిహద్దు ప్రదేశాలకు ఖాళీచేసేదే లేదు"అని ఇజ్రాయెల్ రక్షణ మంత్రి కట్జ్ ప్రకటించారు. శాంతి ఒప్పందంలో లెబనాన్‌నూ చేర్చాలని ఓవైపు ఇరాన్ పట్టుబడుతుంటే అదే లెబనాన్‌పై దాడులు ఆపేదిలేదని ఇజ్రాయెల్ సోమవారం సైతం స్పష్టంచేయడంతో శాంతి ఒప్పందం ఏ మేరకు సవ్యంగా అమలవుతుందనే కొత్త అనుమానాలు బయల్దేరాయి. గత రెండున్నరేళ్లలో సిరియా, లెబనాన్, గాజా స్ట్రిప్‌లో మొత్తంగా 1,000 చదరపు కిలోమీటర్ల భూభాగాలను ఇజ్రాయెల్ ఆక్రమించింది. ఇది దాదాపు అమెరికాలోని న్యూయార్క్ సిటీ అంత ఉంటుంది. "కొత్త ఒప్పందాన్ని సమర్థవంతంగా అమలుచేయాల్సిన బాధ్యత అమెరికాదే. లెబనాన్‌పై ఇజ్రాయెల్ దాడులను అమెరికా నిలువరించాల్సిందే"అని ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాఘ్చీ స్పష్టంచేశారు.

### ఖమేనీ మృతి నుంచి ఒప్పందం దాకా..

వాషింగ్టన్/ఇస్లామాబాద్: ఇరాన్‌తో మూడ్రోజుల్లో అవగాహన ఒప్పందం కుదుర్చుకోబోతున్నామని ట్రంప్ ప్రకటించడంతో ఇన్నాళ్లూ ఏం జరిగిందనేది ఆసక్తికరంగా మారింది. ఇరాన్‌పై అమెరికా కాల్పులు మొదలెట్టి తాజాగా చర్చలు మొదలెట్టిన దాకా జరిగిన క్రమంలో కీలక పరిణామాలు కొన్ని...

ఫిబ్రవరి 28: ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ మెరుపు దాడులు. దాడుల్లో ఇరాన్ సుప్రీం నేత అయతొల్లా సయ్యిద్ అలీ ఖమేనీ సహా పలువురు టాప్ కమాండర్ల దుర్మరణం

మార్చి 1: దూరంగా ఉన్న అమెరికా భూభాగాలకు బదులు అమెరికా స్థావరాలున్న యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌పై ఇరాన్ దాడులు




మార్చి 2: పొరపాటున అమెరికా యుద్ధవిమానాలను నేలకూల్చిన కువైట్

మార్చి 4: ఇరాన్ యుద్ధనౌక ఐఆర్ఎస్ దేనాను హిందూమహాసముద్రంలో టోర్పెడోతో దాడిచేసి ముంచేసిన అమెరికా

మార్చి 8: సౌదీ అరేబియాపై ఇరాన్ దాడి. శకలాలు పడి భారతీయుడు మృతి

మార్చి 9: తండ్రి స్థానంలో ఇరాన్ సుప్రీంనేతగా బాధ్యతలు చేపట్టిన మొజ్తాబా ఖమేనీ

మార్చి 17: అమెరికా దాడిలో ఇరాన్ జాతీయ భద్రతా మండలి కార్యదర్శి అలీ లారిజానీ అంతం

మార్చి 18: సౌత్ పార్స్ సహజవాయు క్షేత్రంపై అమెరికా భీకర దాడులు

మార్చి 21: చమురు సంక్షోభం పెరగడంతో సముద్రంలో నిలిచిపోయిన ఇరాన్ ముడిచమురు విక్రయానికి అమెరికా తాత్కాలిక అనుమతి

మార్చి 27: ఇరాన్ అణుశుద్ధి కేంద్రాలపై అమెరికా బాంబర్ విమానాల దాడి

మార్చి 31: ఐదు అంశాలతో శాంతి ప్రతిపాదనలను తెచ్చిన చైనా, పాకిస్తాన్

ఏప్రిల్ 3: తొలిసారిగా అమెరికా యుద్ధవిమానాన్ని కూల్చేసిన ఇరాన్

ఏప్రిల్ 8: రెండు వారాల కాల్పుల విరమణ ప్రతిపాదనను ఓకే చెప్పిన అమెరికా, ఇరాన్

ఏప్రిల్ 11: పాక్ వేదికగా తొలిసారిగా చర్చలకొచ్చిన అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్

ఏప్రిల్ 12: చర్చలు విఫలమైనట్లు అమెరికా ప్రకటన

ఏప్రిల్ 15: ఇరాన్‌లో పర్యటించిన అగ్రనాయకత్వంతో చర్చించిన పాక్ ఆర్మీ చీఫ్ మునీర్

ఏప్రిల్17: హార్మూజ్‌ను తెరుస్తున్నామన్న ఇరాన్. తాము దిగ్బంధించామన్న అమెరికా

ఏప్రిల్ 20: ఇరాన్ జెండాతో రాకపోకలు సాగించే నౌకలను అడ్డుకోవడం మొదలెట్టిన అమెరికా

ఏప్రిల్ 22: హార్మూజ్‌లో మూడు నౌకలపై దాడిచేసి రెండింటిని స్వాధీనంచేసుకున్న ఇరాన్

ఏప్రిల్ 24: తమ ప్రతిపాదనలు తెలియజేసేందుకు పాక్‌లో పర్యటించిన ఇరాన్ విదేశాంగ మంత్రి అబాబ్స్ అరాఘ్చీ

ఏప్రిల్ 27: అమెరికా దిగ్బంధాన్ని ఎత్తేస్తే హార్మూజ్‌ను తెరుస్తామని తొలిసారిగా ప్రకటించిన ఇరాన్

మే 6: విదేశీ నౌకలు హార్మూజ్‌ను సురక్షితంగా దాటేందుకు ఇకపై అమెరికా యుద్ధనౌకలు రక్షణగా రాబోవని ప్రకటించిన ట్రంప్

మే 13: ఒమన్ తీరంలో భారతీయ నౌకపై దాడి

మే 18: చర్చలు కీలకదశలో ఉండటంతో దాడులు తాత్కాలికంగా ఆపేస్తున్నట్లు అమెరికా ప్రకటన

జూన్ 1: తమ ఎంక్యూ--1 ప్రిడేటర్ డ్రోన్‌ను కూల్చినందుకు ఇరాన్‌పై భీకర దాడులు మొదలెట్టినట్లు ట్రంప్ వెల్లడి

జూన్ 3: కువైట్ విమానాశ్రయంపై ఇరాన్ డ్రోన్ దాడిలో భారతీయుడి దుర్మరణం

జూన్ 6: బహ్రెయిన్, కువైట్‌లపై బాలిస్టిక్ క్షిపణుల వర్షం కురిపించిన ఇరాన్

జూన్ 7: చర్చల ప్రక్రియలో కదలిక తెచ్చిన పాక్

జూన్ 8: కాల్పుల విరమణకు తూట్లుపొడుస్తూ పరస్పర దాడులకు దిగిన ఇజ్రాయెల్, ఇరాన్

జూన్ 9: అమెరికా ఆర్మీ హెలికాప్టర్‌ను కూల్చేసినందుకు ప్రతీకారం తీర్చుకుంటానన్న ట్రంప్

జూన్ 10: పలావూ జెండాతో ఉన్న నౌకపై అమెరికా దాడిలో ముగ్గురు భారతీయుల దుర్మరణం

జూన్ 15: కాల్పులకు ముగింపు పలుకుతూ ఒప్పందం కుదుర్చుకోబోతున్నామని ట్రంప్ ప్రకటన

### ఒప్పందంలో ఏముంది ?

మరో మూడ్రోజుల్లో ముసాయిదా ఒప్పందంపై అమెరికా, ఇరాన్‌లు సంతకాలుచేసి తదుపరి సమగ్రమైన సంప్రదింపుల ప్రక్రియకు తెరలేపనున్నారనే వార్తల నేపథ్యంలో అసలు ఈ ముసాయిదా ఒప్పందంలో ఏమేం అంశాలను పొందుపరిచారనే ఆసక్తి ప్రపంచ దేశాల్లో ఎక్కువైంది. హార్మూజ్ జలసంధి గుండా ప్రయాణించే నౌకలపై సుంకాలు విధిస్తారా? అణ్వాయుధం తయారీ కోసం ఇప్పటికే అత్యంత నాణ్యమైన యురేనియం శుద్ధికి సాహసించిన ఇరాన్‌ను ఆ దిశగా మరో అడుగు ముందుకువేయకుండా అమెరికా షరతు విధించింది? అనే పలు సందేహాల నడుమ ఇరాన్ మీడియా ఈ ముసాయిదాలోని 14 అంశాలను సంపాదించిందని కథనాలు వెలువడ్డాయి. సైనిక, ఆర్థిక, అణు అంశాలతో ఈ ముసాయిదాను సిద్ధంచేసినట్లు తెలుస్తోంది. ఈ అంశాల గురించి క్లుప్తంగా...

1. అమెరికా, ఇరాన్ దశాబ్దాల శత్రుత్వాలకు ఇకనైనా ముగింపు పలకడం
2. ముడి చమురు సహా వాణిజ్య వస్తూత్పత్తుల సరఫరా కోసం నౌకల రాకపోకల నిమిత్తం హార్మూజ్ తెరవడం
3. ఇరాన్ నౌకాశ్రయాలపై అమెరికా విధించిన ఆంక్షలు, అమెరికా నావికాదళ దిగ్బంధాన్ని ఎత్తేయడం
4. చర్చలు ఓవైపు జరుగుతుండగా ఒప్పందం తమకు అనుకూలంగా కుదిరేలా ఇరాన్‌పై ఒత్తిడి పెంచేలా ఆ దేశంపై అమెరికా కొత్తగా ఆంక్షలు విధించకపోవడం
5. ఈలోపు ఇరాన్ ముడి చమురు ఎగుమతులపై తక్షణం ఆంక్షలు ఎత్తేయడం
6. విదేశీ బ్యాంకుల ఖాతాల్లో అమెరికా, మిత్రదేశాలు స్తంభింపజేసిన ఇరాన్ ప్రభుత్వానికి చెందిన వేల కోట్ల డాలర్ల నిధులను విడుదలచేయడం
7. కనీసం 60 రోజులపాటు నిరాటంకంగా సవ్యంగా సంప్రదింపులు జరపడం
8. ఇరాన్ ఇకపై అణ్వస్త్ర సమీకరణ కోసం ప్రయత్నాలను విరమించుకోవడం
9. ఇరాన్ ఇకపై మిలటరీ గ్రేడ్‌లో నాణ్యత స్థాయికి యురేనియంను శుద్ధిచేయకుండా మిన్నకుండిపోవడం
10. అణు కేంద్రాల విస్తరణ ప్రతిపాదనలను ఇరాన్ పక్కనపడేయడం
11. అణుకేంద్రాలపై అమెరికా బాంబర్ దాడులతో భూస్థాపితమైన శుద్ధయురేనియం అప్పగింత లేదా నిర్వీర్యంచేయడంపై చర్చలు జరపడం
12. పశ్చిమాసియాలో యుద్ధం ముగిసిందని స్పష్టమయ్యేలా ఇరాన్ సైనిక చర్యలను ఉపసంహరించుకోవడం
13. ఆర్థికపర ఆంక్షలను అమెరికా ఎత్తేయడంతోపాటు ఇరాన్ పునర్‌నిర్మాణ కార్యక్రమానికి కృషిచేయడం
14. సమగ్రమైన తుది ఒప్పందం కోసం కృషిచేయడం

### తెరమీదకు మరికొన్ని అంశాలు!

ఇవిగాక మరిన్ని ప్రతిపాదనలు ముసాయిదా ఒప్పందంలో ఉన్నాయని మీడియాలో వార్తలొచ్చాయి. ఇరాన్‌కు 300 బిలియన్ డాలర్లతో ఆర్థికాభివృద్ధి ప్యాకేజీని ట్రంప్ అందించడం, ఇరాన్‌లో అమెరికా సంస్థలు దీర్ఘకాలిక పెట్టుబడులు పెట్టి ఇరాన్ పునరుజ్జీవనానికి పాటుపడటం, ఆర్థికసహకారం, రుణాలు అందివ్వడం, భవిష్యత్‌లో ఉద్రిక్తతలు తలెత్తకుండా తగు పరస్పర సహకార విభాగాలను ఏర్పాటుచేయడం, గ్లోబల్ మార్కెట్లతో ఇరాన్‌ను మరింతగా అనుసంధానం చేయడం వంటివీ ఇందులో ఉన్నాయని వార్తలొచ్చాయి. పరస్పర దాడులు ఆపేస్తే సరిపోదని అంతర్జాతీయ నిపుణులు భావిస్తున్నారు. "ఇరాన్ యుద్ధంలో కీలకమైన నాలుగు అంశాలు దాగి ఉన్నాయి. చమురు సంక్షోభం భవిష్యత్‌లో తలెత్తకుండా సుంకాల్లేకుండా చమురు నౌకల రాకపోకలను శాశ్వతంచేయడం, దెబ్బతిన్న ఇరాన్ ఆర్థికవ్యవస్థ మళ్లీ పుంజుకునేలా పలు సబ్సిడీలు, ప్రోత్సాహకాలు అందివ్వడం, అణ్వస్త్ర సామర్థ్యంలేకపోవడంతోనే తమపై అగ్రదేశాలు దాడులుచేస్తున్నాయనే భావన ఇరాన్‌లో లేకుండా చేయడం, తద్వారా ఇరాన్.. లెబనాన్(హెజ్‌బొల్లా), యెమెన్(హూతీ), గాజా(హమాస్)లో పరోక్ష సైన్యాలను పెంచిపోషించకుండా అడ్డుకోవడం వంటివి చేయగలిగితేనే పశ్చిమాసియాలో శాశ్వత శాంతి సుసాధ్యమవుతుంది"అని నిపుణులు విశ్లేషించారు.

### తర్వాత ఏం జరగొచ్చు?

ప్రతిపాదిత ముసాయిదా ఒప్పందం అమల్లోకి వచ్చాక తొలి 60 రోజులపాటు హార్మూజ్ తెరుచుకోవడంతో చమురు సంక్షోభం తాత్కాలికంగా సద్దుమణిగే ఆస్కారముంది. అయితే ఈ 60 రోజుల్లో సమగ్ర శాంతి ఒప్పందం కుదిరితే అందరికీ లాభమే. ఒకవేళ ఒప్పందం కుదరకపోతే సమస్య మళ్లీ మొదటికొస్తుంది. ఏళ్ల తరబడి ఇరాన్‌పై అమెరికా సహా ఏ దేశమూ ఆంక్షలు విధించకుండా చూసుకోవడం, ఒప్పందాన్ని సమగ్రస్థాయిలో అమలుచేసే వ్యవస్థను కొలువుతీర్చడం, ఇరాన్ దొంగచాటుగా యురేనియంను శుద్ధిచేయకుండా అడ్డుకోవడం వంటివి కీలకంగా మారనున్నాయి. 14 అంశాలపై ఇరుదేశాలు ఉమ్మడిగా ఏకాభిప్రాయానికొస్తే చరిత్రాత్మక శాంతి ఒప్పందానికి ఈ 14 అంశాలే మూలస్తంభాలుగా నిలుస్తాయి.

# ట్రంప్ బిగ్ గేమ్! అమెరికా రాజకీయాల్లో ఇజ్జత్ కా సవాల్

అమెరికా రాజకీయాల్లో అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రభావం ఇప్పటికీ బలంగానే కొనసాగుతోంది. ఆయన మద్దతు లభిస్తే ఎన్నికల్లో విజయం దాదాపు ఖాయమనే (స్ట్రయిక్ రేటు ఎక్కువ) అభిప్రాయం రిపబ్లికన్ పార్టీలో గట్టిగా వినిపిస్తోంది. ఈ నేపథ్యంలో టెక్సాస్ సెనేట్ ఎన్నికలు ఇప్పుడు దేశవ్యాప్తంగా ఉత్కంఠను రేపుతున్నాయి. ట్రంప్ మద్దతు పొందిన కెన్ పాక్స్టన్ ప్రైమరీలో తొలి అడ్డంకిని దాటి, ఇప్పుడు ప్రధాన ఎన్నికల పోరుకు సిద్ధమవుతున్నారు. ఈ క్రమంలో ట్రంప్ తీసుకునే తదుపరి రాజకీయ నిర్ణయం పై అందరి దృష్టి నిలిచింది. టెక్సాస్ చాలా కాలంగా రిపబ్లికన్ పార్టీకి బలమైన కోటగా ఉంది. ఇటీవల జరిగిన రిపబ్లికన్ ప్రైమరీలో ట్రంప్ మద్దతుతో రాష్ట్ర అటార్నీ జనరల్ కెన్ పాక్స్టన్, సీనియర్ సెనేటర్ జాన్ కార్నిన్‌ను ఓడించి అభ్యర్థిత్వాన్ని దక్కించుకున్నారు. అయితే ప్రైమరీలో గెలవడం ఒక విషయం అయితే, సాధారణ ఎన్నికల్లో మొత్తం రాష్ట్ర ఓటర్లను ఆకట్టుకోవడం మరో విషయం. ఈ పరిస్థితుల్లో కెన్ పాక్స్టన్‌కు ఎదురవుతున్న గట్టి పోటీని రిపబ్లికన్ పార్టీ కీలక పరీక్షగా చూస్తోంది. డెమోక్రటిక్ పార్టీ తరఫున జేమ్స్ టలారికో నుంచి పెరుగుతున్న సవాల్, ఆయన బలమైన ఫండ్‌రైజింగ్, అలాగే పాక్స్టన్‌పై ఉన్న పాత అవినీతి ఆరోపణలు రిపబ్లికన్లకు రాజకీయంగా ప్రతికూలంగా మారే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో టెక్సాస్ సెనేట్ పోరు రిపబ్లికన్ పార్టీకి "ఇజ్జత్ కా సవాల్"గా మారిందని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. తన మద్దతుతో అభ్యర్థిగా నిలిచిన కెన్ పాక్స్టన్‌ను గెలిపించేందుకు ట్రంప్ తన వద్ద ఉన్న అత్యంత భారీ ఎన్నికల నిధిని ఖర్చు చేస్తారా లేదా? ఇదే ఇప్పుడు రిపబ్లికన్ పార్టీలో చర్చకు దారితీసింది రిపబ్లికన్లకు




ట్రంప్ వద్ద ఉన్న నిధి కీలకంగా కనిపిస్తోంది. అమెరికాలో ఎన్నికలు అత్యంత ఖరీదైన రాజకీయ ప్రక్రియల్లో ఒకటి. టెలివిజన్ ప్రకటనలు, సోషల్ మీడియా ప్రచారం, ప్రజా సమావేశాలు, ప్రచార బృందాలు, ఓటర్లను చేరుకునే కార్యక్రమాల కోసం కోట్లాది డాలర్లు అవసరమవుతాయి. అందుకే రాజకీయ నాయకులు, పార్టీలు ముందుగానే భారీ మొత్తంలో విరాళాలు సేకరిస్తుంటాయి. ట్రంప్‌కు అనుబంధంగా ఉన్న మాగా , సూపర్ పాక్ వద్ద ప్రస్తుతం 356 మిలియన్ డాలర్ల(సుమారు రూ.3,000 కోట్లు) నిధి ఉంది. ఇది అమెరికా రాజకీయాల్లో అత్యంత భారీ ఎన్నికల నిధుల్లో ఒకటిగా భావిస్తున్నారు. ఈ డబ్బు ప్రధానంగా ట్రంప్ అభిమానులు, వ్యాపారవేత్తలు, పార్టీ మద్దతుదారుల విరాళాల ద్వారా సమీకరించబడింది. అయితే.. ట్రంప్ ఈ డబ్బును టెక్సాస్ కోసం పాక్స్టన్ కోసం ఖర్చు చేస్తే ఏమవుతుంది?.. రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం ప్రకారం, భారీ ప్రకటనలు, ప్రచార కార్యక్రమాలు, ప్రత్యర్థులపై రాజకీయ దాడులు చేపట్టేందుకు అవకాశం లభిస్తుంది. దీంతో పాక్స్టన్‌కు ఎన్నికల్లో స్పష్టమైన ఊతం లభించే అవకాశం ఉంది. ముఖ్యంగా టలారికో ఆర్థిక బలాన్ని ఎదుర్కోవడానికి ఇది ఉపయోగపడవచ్చు. అయితే ట్రంప్ ఈ నిధిని ఖర్చు చేయకుండా దాచిపెడితే పరిస్థితి భిన్నంగా ఉండొచ్చు. పాక్స్టన్ తన సొంత నిధులతోనే ఎన్నికల పోరాటం చేయాల్సి వస్తుంది. ఒకవేళ టెక్సాస్ వంటి కీలక రాష్ట్రంలో రిపబ్లికన్లు ఓడిపోతే, అమెరికా సెనేట్‌లో పార్టీ బలం తగ్గే అవకాశం ఉంటుంది. అలా జరిగితే భవిష్యత్తులో ట్రంప్ రాజకీయ అజెండాను అమలు చేయడంలో కూడా ఇబ్బందులు తలెత్తవచ్చు. అలాగే.. ట్రంప్ నిధిని వెంటనే ఖర్చు చేయకూడదని భావించే వర్గాలు కూడా ఉన్నాయి. 2026 మధ్యంతర ఎన్నికలతో పాటు రాబోయే జాతీయ రాజకీయ పోరాటాల కోసం ఈ డబ్బును నిల్వ ఉంచడం వ్యూహాత్మకంగా మంచిదని వారు వాదిస్తున్నారు. అందుకే ట్రంప్ ఇప్పటివరకు తన తుది నిర్ణయాన్ని వెల్లడించలేదు. మొత్తంగా చూస్తే, టెక్సాస్ ఎన్నిక ఇప్పుడు కేవలం ఒక సెనేట్ సీటు కోసం జరిగే పోటీ కాదు. ట్రంప్ రాజకీయ ప్రభావం, ఆయన ఆర్థిక శక్తి, అలాగే రిపబ్లికన్ పార్టీ భవిష్యత్తు వ్యూహాలకు సంబంధించిన కీలక పరీక్షగా మారింది. ట్రంప్ తన 'రూ.3,000 కోట్ల' రాజకీయ నిధిని తెరపైకి తీసుకొస్తారా? లేదంటే సరైన సమయం కోసం దాచిపెడతారా?.. ఇప్పుడు అమెరికా రాజకీయాల్లో ఈ బిగ్ గేమ్ హాట్ టాపిక్‌గా మారింది.

## జాతీయ స్థాయి బాడీబిల్డర్ జిమ్ చేసి వచ్చి అంతే కుప్పకూలిపోయాడు!



కర్ణాటకలోని దావెణగిరిలో హృదయ విదారక ఘటన చోటు చేసుకుంది. అనేక రాష్ట్ర, జాతీయ స్థాయి బాడీబిల్డింగ్ పోటీల్లో పాల్గొని బహుమతులు గెలుచుకున్న బాడీబిల్డర్ సుశీల్ కుమార్ (26) జిమ్‌లో వర్కౌట్ ముగించుకుని ఇంటికి తిరిగి వచ్చిన కొద్ది సేపటికే అకస్మాత్తుగా కుప్పకూలి ప్రాణాలొదిలిన ఘటన కలకలం రేపింది. అంతర్జాతీయ పోటీకి సిద్ధమవుతున్న ఈ యువ ప్రతిభావంతుడి మరణం అతని కుటుంబానికి, క్రీడా సమాజానికి ,కుటుంబ సభ్యులు, స్నేహితులను తీవ్ర దుఃఖాన్ని మిగిల్చింది. దావెణగిరిలో కేటీజే లేఅవుట్ నివాసి అయిన సుశీల్ కుమార్, అతను ప్రస్తుతం ఒక అంతర్జాతీయ బాడీబిల్డింగ్ పోటీకి సన్నద్ధమవుతున్నాడు. మంగళవారం సాయంత్రం జిమ్‌కు వెళ్లిన సుశీల్ కుమార్, రాత్రి 8.30 గంటలకు ఇంటికి తిరిగి వచ్చాడు. ఇంట్లో భోజనం చేసి కూర్చుని అకస్మాత్తుగా కుప్పకూలి పడిపోయాడు. కుటుంబ సభ్యులు వెంటనే అతడిని ఆసుపత్రికి తీసుకువెళ్లారు. కానీ అప్పటికే ఆలస్యమైపోయింది. మార్గమధ్యలోనే గుండెపోటుతో అతను మరణించినట్లు వైద్యులు తెలిపారు. లో బ్లడ్ ప్రెషర్ కారణంగా గుండెపోటు వచ్చి మృతి చెందినట్లు వైద్యులు భావిస్తున్నారు.ఆసుపత్రిలో గ్రూప్-డి ఉద్యోగిగా పనిచేస్తున్న సుశీల్ తల్లి దేవమ్మ కుమారుడి మృతితో కన్నీరుమున్నీరుగా విలపించారు. శోక సంద్రంలో మునిగిపోయిన ఆమె ఇక తనకు దిక్కెవరంటూ గుండెలవిసేలా రోదించిన తీరున పలువురి కంట కన్నీరు తెప్పించింది. కాగా జిమ్ చేసే సమయంలో యువత వైద్యుల సలహాలు, జాగ్రత్తలు తీసుకుంటూ అప్రమత్తంగా ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు. కండలు పెంచే క్రమంలో మత్తుమందులు, స్టెరాయిడ్స్ లాంటి వాటి వాడకంపై కూడా ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. క్రమబద్ధమైన జీవనశైలి, సరైన ఆహారం, వైద్య పరీక్షలు, అధిక ఒత్తిడి లేకుండా వ్యాయామం చేయడం ఉత్తమ మంటున్నారు.

## 'వారికి తెలియకుండానే సీఐ ఇదంతా చేశారా?'



విజయవాడ: గాదె సాయికృష్ణ దుర్ఘటన జరిగి చాలా రోజులైందని.. వెలుగులోకి రావడానికి చాలా రోజులు పట్టిందంటే వ్యవస్థలు ఎంత దారుణంగా ఉన్నాయో తెలుస్తోందని వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. ఇవాళ(గురువారం) కృష్ణలంకలోని గాదె సాయికృష్ణ కుటుంబ సభ్యులను వైఎస్సార్‌సీపీ నేతలు అంబటి రాంబాబు, దేవినేని అవినాష్, మల్లాది విష్ణు, వెలంపల్లి శ్రీనివాస్, వంగవీటి నరేంద్ర పరామర్శించారు. ఈ సందర్భంగా అంబటి రాంబాబు మాట్లాడుతూ.. "గాదె సాయికృష్ణను మే 9వ తేదీన తీసుకొచ్చారు. మే 9వ తేదీ నుంచి సాయికృష్ణను కోసం తల్లి విజయలక్ష్మి తీవ్రంగా ప్రయత్నించారు. విజయలక్ష్మి చెల్లి దుర్గ డీజీపీకి ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదు. హ్యూమన్ రైట్స్ వద్దకు వెళితే అడ్డుపడ్డారు. హెబియస్ కార్పస్ వేయకుండా చాలా ఇబ్బందులు పెట్టారు. జూన్ 15వ తేదీన కోర్టు ఆర్డర్ వచ్చాక మా దృష్టికి తెలిసింది. సాయికృష్ణ కుటుంబం మాకు బాగా తెలిసిన వారే ..సాయికృష్ణ పై ఓ వర్గం మీడియా దుర్మార్గంగా ప్రచారం చేస్తోంది. కేసులున్నంత మాత్రాన చంపేస్తారా?. కసబ్‌ను కూడా విచారించాకే శిక్ష విధించారు. సాయికృష్ణ డెడ్‌బాడీ లేకుండా చేశారు. కనీసం బూడిదైనా ఇవ్వండని సాయికృష్ణ తల్లి వేడుకుంటోంది. సాయికృష్ణ కుటుంబం మా పార్టీ కాదు. అయినా మానవత్వంతో ఆ కుటుంబానికి అండగా ఉంటాం. మేం రాజకీయాలు చేయాలంటే చాలా అంశాలున్నాయి ..సాయికృష్ణ అంశాన్ని రాజకీయాలు చేయాల్సిన అవసరం మాకు లేదు. సాయికృష్ణ లాకప్ డెత్‌పై సీబీఐ విచారణ జరిపించాల్సిందే. బాధ్యులపై చర్యలు తీసుకోవాల్సిందే. పార్టీలకు అతీతంగా అందరూ సాయికృష్ణ కుటుంబం కోసం కలిసిరావాలి. పోలీసుల దుర్మార్గపు చర్యలను నిలదీద్దాం. సాయికృష్ణ మా సామాజికవర్గం కాకపోయినా మేం ఆ కుటుంబానికి అండగానే ఉంటాం. నేను విడుదల చేసిన ఫోటోలు సాయికృష్ణవి కాకపోతే అతన్ని తీసుకురండి. మానవసమాజం తలదించుకునే ఘటన ఇది. ఇలాంటి ఘటనలను పౌరసమాజం కచ్చితంగా స్పందించాలి. పోలీస్ కమిషనర్, డీజీపీ, హోంమంత్రి, ప్రభుత్వానికి తెలియకుండానే సీఐ ఇదంతా చేశారా?. అందరికీ తెలిసే సాయికృష్ణ మృతదేహాన్ని దహనం చేశారు. ఈ ప్రభుత్వానికి దమ్ముంటే సీబీఐ విచారణ చేయించాలి. పోలీసు విచారణతో న్యాయం జరగదు. సీబిఐ విచారణతోనే న్యాయం జరుగుతుంది. సాయికృష్ణను చంపి బూడిద చేసినట్లే కేసును కూడా బూడిద చేయాలని చూస్తున్నారు. కేంద్రం స్థాయిలో ఈ అంశాన్ని తీసుకువెళతాం. సీఐ నాగరాజును సస్పెండ్ చేయడంతోనే నేరం సగం అంగీకరించారు" అని అంబటి రాంబాబు పేర్కొన్నారు.

## రష్యా సైనిక దళాలకు బ్రహ్మోస్.. భారత్ నుంచి క్షిపణుల సరఫరా !



నాగపూర్: బ్రహ్మోస్ సూపర్ సోనిక్ క్రూయిజ్ మిస్సైల్‌ను రష్యా కొనుగోలు చేసే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. రష్యా తన సైనిక దళాల్లోకి ఈ అత్యాధునిక క్షిపణి వ్యవస్థను ప్రవేశపెట్టాలని భావిస్తున్నది. బ్రహ్మోస్ క్షిపణిపై రష్యా ఆసక్తిని కనబరుస్తున్నదని బ్రహ్మోస్ ఏరోస్పేస్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జైతీర్థ జోషి తెలిపారు. నాగపూర్‌లోని సోలార్ ఇండస్ట్రీస్ ఇండియా లిమిటెడ్ సంస్థ 100వ స్వదేశీ బూస్టర్‌ను ఉత్పత్తి చేస్తున్న నేపథ్యంలో ఆయన మీడియాను ఉద్దేశించి మాట్లాడారు. బ్రహ్మోస్ ప్రోగ్రామ్‌లో రష్యా భాగస్వామ్యమే అయినా, ఈ క్షిపణిని తమ సైనిక దళాల్లోకి తీసుకెళ్లేందుకు ఆ దేశం ఆసక్తి ప్రదర్శిస్తుందని జోషి తెలిపారు. బ్రహ్మోస్ అంశంలో రష్యా సర్కారు ఆసక్తితో ఉందన్నారు. ఈ అంశంలో ఆ దేశంతో చర్చలు జరుగుతున్నాయని, భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకుని బ్రహ్మోస్‌ను రష్యా కోరుతున్నట్లు జోషి చెప్పారు. భవిష్యత్తులో రష్యాకు అవసరమయ్యే క్షిపణులను ఇండియా నుంచి పంపిస్తారా అని అడిగిన ప్రశ్నకు ఆయన బదులిస్తూ.. రష్యా తయారీ సంస్థలకు భారతీయ పరిశ్రమలు ఊతం అందిస్తాయన్నారు. రష్యా వద్ద సౌకర్యాలు ఉన్నాయని, కానీ అవి సరిపోకపోవచ్చు అని, ఈ అంశంలో రష్యాతో లోతుగా స్టడీ చేసి, అవసరమైన క్షిపణులను పంపనున్నట్లు జోషి తెలిపారు. భారత్‌కు చెందిన డీఆర్డీవో, రష్యాకు చెందిన ఎన్‌పీవో మషినోస్ట్రోయేనియా సంయుక్తంగా బ్రహ్మోస్ క్షిపణిని డెవలప్ చేస్తున్నాయి. భారత రక్షణ రంగంలో ఇప్పుడు బ్రహ్మోస్ ఓ కీలక ఎగుమతి వస్తువుగా మారింది. బ్రహ్మోస్ క్షిపణికి ప్రపంచవ్యాప్తంగా మంచి పేరు వచ్చిందని, సుమారు 25 ఏళ్ల పాటు సాగిన డెవలప్మెంట్, టెస్టింగ్, ఆపరేషనల్ డెవలప్మెంట్ ఫలితమే బ్రహ్మోస్ అని జోషి పేర్కొన్నారు. ఆపరేషన్ సింధూర్ సమయంలో బ్రహ్మోస్‌ను సమర్థవంతంగా వినియోగించినట్లు చెప్పారు. ఆపరేషన్ సింధూర్ వేళ లైవ్ టెస్ట్ చేశామని, ఆ సక్సెస్ స్టోరీ ప్రపంచం అంతా చూసిందన్నారు. బ్రహ్మోస్ క్షిపణులను ఖరీదు చేసేందుకు వియత్నాం కూడా ఆసక్తిగా ఉన్నది. అయితే ఆ డీల్‌కు చెందిన చివరి దశ క్లియరెన్స్‌లు కావాల్సి ఉందని జోషి అన్నారు. కొన్ని తూర్పు, పశ్చిమ దేశాలు కూడా బ్రహ్మోస్‌ను ఖరీదు చేసేందుకు ఆసక్తిగా ఉన్నట్లు ఆయన చెప్పారు.

# ఉద్ధవ్ సేనలో చీలిక.. ఎవరీ సంజయ్ జాధవ్?



మహారాష్ట్ర రాజకీయాలు మరోసారి వేడెక్కాయి. ఉద్ధవ్ థాక్రే శివసేన వర్గంలో చీలిక దాదాపు ఖాయమన్న సంకేతాలు బలంగా కనిపిస్తున్నాయి. ఇవాళ జరిగిన పార్లమెంటరీ పార్టీ కీలక సమావేశంలో వెలుగులోకి వచ్చిన పరిణామాలు ఆ శిబిరంలో అంతర్గత అసంతృప్తిని స్పష్టంగా బయటపెట్టాయి. శివసేన (యూబీటీ) పార్లమెంటరీ పార్టీ కీలక సమావేశం గురువారం పార్లమెంట్ భవనంలో జరిగింది. సమావేశానికి హాజరైన వారిలో అనిల్ దేశాయ్, అర్వింద్ సావంత్, రాజాభావ్ వాజే మాత్రమే ఉన్నారు. మిగతా ఎంపీలు గైర్హాజరయ్యారు. ఈ గైర్హాజరు పార్టీ శిబిరంలో మరోసారి కలకలం రేపింది. విలీనం జరగబోతందనే ప్రచారాన్నిఖరారు చేసే దిశగా అడుగులు వేయిస్తోంది. మొత్తం తొమ్మిది మంది ఖదీ లోక్‌సభ ఎంపీలలో ఆరుగురు ఎంపీలు ఏక్‌నాథ్ షిండే నేతృత్వంలోని శివసేనతో చేరే అవకాశాలు ఉన్నాయని ఇప్పటికే ప్రచారం జరుగుతున్న సంగతి తెలిసిందే. అయితే ఈ గైర్హాజరును ఉద్ధవ్ థాక్రే సీరియస్‌గా తీసుకున్నారు. హాజరుకాని ఎంపీలపై షోకాజ్ నోటీసులు జారీ చేయాలని నిర్ణయించారు. పార్టీ విప్ ఉన్నప్పటికీ సమావేశానికి రాకపోవడంపై వివరణ ఇవ్వాలని ఆదేశించారు. అయితే.. ఇక్కడే మరో ట్విస్ట్ చోటు చేసుకుంది. గైర్హాజరైన ఆరుగురు ఎంపీలు త్వరలోనే కొత్త పార్లమెంటరీ గ్రూప్‌ను ఏర్పాటు చేసే అవకాశం ఉందని రాజకీయ వర్గాలు చెబుతున్నాయి. ఈ ఎంపీలు లోక్‌సభ స్పీకర్‌ను కలిసి శివసేన (షిండే) వర్గంలో తమ విలీనాన్ని గుర్తించాలని లేఖ సమర్పించినట్లు వార్తలు వస్తున్నాయి. అదే గనుక జరిగితే.. ఉద్ధవ్ శిబిరానికి పెద్ద రాజకీయ దెబ్బ తగలనుంది. మరోవైపు.. ఈ కొత్త ఫ్రాక్షన్‌కు నాయకుడిగా పర్భణీ ఎంపీ సంజయ్ హరిభావు జాధవ్ (బండు జాధవ్) పేరు ముందుకు రావడం మరింత ప్రాధాన్యం సంతరించుకుంది. సంజయ్ హరిభావు జాధవ్.. అందరూ "బండు భాయ్" అని పిలుచుకుంటారు. శివసేనలో దీర్ఘకాలంగా కొనసాగుతున్న నేత. పర్భణీకి చెందిన ఆయన రాజకీయ ప్రస్థానం స్థానిక స్థాయి నుంచి జాతీయ స్థాయికి ఎదిగింది. రెండుసార్లు పర్భణీ ఎమ్మెల్యేగా పని చేసిన ఆయన.. ఆపై హ్యాట్రిక్ ఎంపీగా అదే లోక్‌సభ స్థానం నుంచి నెగ్గారు. సాధారణ శివసేన కార్యకర్త స్థాయి నుంచి ఎంపీ స్థాయికి ఎదిగిన నేతగా ఆయనకు నియోజకవర్గంలో గట్టి పట్టు ఉంది. అయితే గతంలోనే పార్టీ అంతర్గత అసంతృప్తి కారణంగా ఆయన పేరు వివాదాల్లో కూడా వినిపించింది. 2020లో మిత్రపక్షం ఎన్సీపీ వైఖరి కారణంగా కేడర్‌కు న్యాయం చేయలేకపోతున్నానంటూ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి.. ఎంపీ పదవికి రాజీనామా చేయబోయారు. అయితే ఉద్ధవ్ సర్దిచెప్పడంతో దానిని వెనక్కి తీసుకున్నారు. ఇప్పుడు శివసేన లో జరుగుతున్న పరిణామాలు ఆయన చుట్టూ మరింత ప్రాధాన్యం సంతరించుకున్నాయి. బాలాసాహెబ్ థాక్రే సిద్ధాంతాలకు నిబద్ధమైన, పార్టీ కార్యకర్తల పక్షాన నిలిచే విధేయ శివసైనికుడిగా ఆయనను చెప్పుకోవచ్చు. అలాంటి వ్యక్తి ఇప్పుడు ఉద్ధవ్ చీలిక వర్గానికి ప్రాతినిధ్యం వహిస్తుండడం గమనార్హం. మరోవైపు, ఉద్ధవ్ సేన నేత సంజయ్ రౌత్ ఈ పరిణామాలపై తీవ్రంగా స్పందిస్తూ పార్టీ బలాన్ని కాపాడుకుంటామని స్పష్టం చేశారు. "పార్టీకి రాని వారు మనవారు కాదు" అంటూ ఆయన వ్యాఖ్యలు చేశారు. ఈ మొత్తం పరిణామాలు చూస్తే, శివసేన లోక్‌సభ శిబిరంలో విభజన దాదాపు ఖాయమన్న అభిప్రాయం రాజకీయ విశ్లేషకుల్లో వ్యక్తమవుతోంది. సంజయ్ బండు జాధవ్ వంటి అనుభవజ్ఞుడైన నేత పేరు ముందుకు రావడంతో శివసేన లో చీలిక అంశం మరింత సీరియస్‌గా మారిదంటున్నారు.

# గొంతు విప్పకముందే నొక్కేస్తుంది!

అయితే జాగ్రత్త..మీ కామెంట్లు, పోస్టుల ఆధారంగా రేపు మీరు ఏమనుకుంటారో, ఎవరిని విమర్శిస్తారో, ఏ నిరసనలో పాల్గొంటారో కూడా కృత్రిమ మేధ (ఏఐ) ముందే ఊహించి మీ పేరుతో ఒక 'రిస్క్ స్కోర్'ను రూపొందించే రోజులు వస్తున్నాయి. చైనాలో వెలుగులోకి వచ్చిన ఏఐ ఆధారిత నిఘా ప్రాజెక్టు, సాంకేతికత వివరాలు బయటకు పొక్కడంతో పౌరుల వ్యక్తిగత స్వేచ్ఛ, భవిష్యత్తుపై కొత్త ఆందోళనతలెత్తుతోంది.

### ముందే గుర్తించి నియంత్రణ

ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఎవరైనా మాట్లాడిన తర్వాత చర్యలు తీసుకోవడం కాదు.. భవిష్యత్తులో వారు పూర్తిస్థాయిలో ప్రభుత్వ విమర్శకులుగా మారే అవకాశముందేమో ముందుగానే గుర్తించి నిషేధించే ఏఐ వ్యవస్థ చైనాలో తయారవుతోంది. చైనాకు చెందిన జీఎడ్జ్ నెట్‌వర్క్ అనే సంస్థ అభివృద్ధి చేస్తున్న ఈ ప్రాజెక్టుకు సంబంధించిన సంచలన వివరాలు వెలుగులోకి వచ్చాయి. సోషల్ మీడియా పోస్టులు, ఫోన్ డేటా, లొకేషన్ ఆధారంగా పౌరుల ప్రవర్తనను విశ్లేషించి వారిపై నిఘా పెట్టే ప్రాజెక్టుకు రూపకల్పన జరుగుతున్నట్లు వెల్లడైంది. భవిష్యత్తులో ప్రభుత్వ విమర్శకులుగా మారే వారిని ముందుగానే గుర్తించి నియంత్రించడానికి ఈ వ్యవస్థను తయారు చేస్తున్నట్లు నిపుణులు భావిస్తున్నారు. అమెరికా విధించిన చిప్ ఆంక్షలతో ఈ ప్రాజెక్టుకు కొంత బ్రేకులు పడినా.. పూర్తి స్థాయిలో అమల్లోకి వస్తే ప్రజలు అసమ్మతి వ్యక్తం చేయకముందే వారి గొంతు నొక్కేసే చర్యలకు ప్రభుత్వాలు దిగుతాయనే ఆందోళన వ్యక్తమవుతోంది.

### చైనా పౌరుల సమగ్ర ప్రొఫైళ్ల రూపకల్పనలో జీఎడ్జ్



అమెరికాకు చెందిన వాండర్‌బిల్ట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ నేషనల్ సెక్యూరిటీకి చెందిన పరిశోధకులు.. జీఎడ్జ్ సంస్థ తన ప్రభుత్వ మద్దతు ఉన్న పరిశోధనా విభాగం మెసా ల్యాబ్‌తో కలిసి చైనా పౌరుల సమగ్ర ప్రొఫైళ్లు రూపొందించే పనిలో ఉన్నట్లు గుర్తించారు. ఆ ప్రొఫైళ్ల ఆధారంగా రాజకీయంగా ప్రమాదకరంగా మారే అవకాశం ఉన్న వ్యక్తులను ఏఐ సహాయంతో ముందే గుర్తించే టెక్నాలజీని కంపెనీ అభివృద్ధి చేస్తున్నట్లు వెల్లడైంది. అయితే అధునాతన చిప్‌ల ఎగుమతిపై అమెరికా విధించిన ఆంక్షలు ఈ ప్రాజెక్టు పురోగతిని కొంతవరకు దెబ్బతీశాయని నిపుణులు చెబుతున్నారు. అమెరికా మాజీ అధ్యక్షుడు జో బైడెన్ హయాంలో విధించిన ఆంక్షలు కొంత అడ్డుకున్నాయని అంటున్నారు. అయితే ట్రంప్ ప్రభుత్వం కొన్ని పరిమితులను సడలించినప్పటికీ, ప్రపంచంలో అత్యంత శక్తివంతమైన ఏఐ చిప్‌లను రూపొందించే ఎన్విడియా తయారీ అత్యాధునిక ప్రాసెసర్లపై మాత్రం ఆంక్షలు కొనసాగుతున్నాయి. దీంతో అమెరికా చిప్‌లపై ఆధారపడడాన్ని తగ్గించుకునేందుకు స్వదేశీ ఏఐ చిప్‌ల అభివృద్ధిపై చైనా దృష్టి సారిస్తోంది. ప్రస్తుతం జీఎడ్జ్ వద్ద ఉన్న గ్రాఫిక్స్ ప్రాసెసింగ్ యూనిట్లు (జీపీయూలు) ప్రస్తుత ఉత్పత్తులకు సరిపోతున్నప్పటికీ, మరింత శక్తివంతమైన అంచనా వ్యవస్థను రూపొందించాలంటే చైనాకు అత్యాధునిక చిప్‌లు అవసరమవుతాయని అమెరికా అధికారులు అంచనా వేస్తున్నారు.

### లక్షకు పైగా పత్రాల లీక్

చైనా అమలు చేస్తున్న గ్రేట్ ఫైర్‌వాల్ తరహా ఇంటర్నెట్ పర్యవేక్షణ, సెన్సార్‌షిప్ సాఫ్ట్‌వేర్‌ను జీఎడ్జ్ నెట్‌వర్క్ అనేక దేశాలకు వాణిజ్యపరంగా విక్రయిస్తోంది. ఈ సాంకేతికత ద్వారా అనేక దేశాల్లో ప్రభుత్వాలు ఇంటర్నెట్ ట్రాఫిక్‌ను పర్యవేక్షించడం, సెన్సార్‌షిప్‌ను తప్పించుకునేందుకు పౌరులు చేసే ప్రయత్నాలను గుర్తించడం, ప్రజల ఆన్‌లైన్ కార్యకలాపాలపై నిఘా పెట్టడం వంటి చర్యలు చేపడుతున్నాయి. గత ఏడాది సెప్టెంబర్‌లో జీఎడ్జ్ కు సంబంధించిన లక్షకు పైగా పత్రాలు లీక్ కావడంతో ఈ నిఘా వివరాలు వెలుగులోకి వచ్చాయి. ఆ పత్రాలను విశ్లేషించిన వైర్డ్ సహా పలు మీడియా సంస్థలు, జీఎడ్జ్ తన నెట్‌వర్క్ భద్రతా సాఫ్ట్‌వేర్‌ను ఇథియోపియా, కజకిస్తాన్, మయన్మార్, పాకిస్తాన్ వంటి దేశాలకు ఎగుమతి చేసి అక్కడ మొబైల్ నెట్‌వర్క్‌లపై భారీ స్థాయి నిఘా నిర్వహించేందుకు సహకరించినట్లు వెల్లడించాయి. తాజాగా జీఎడ్జ్ ఇంజనీర్లు ప్రజల మొబైల్ సమాచారం, సోషల్ మీడియా కార్యకలాపాలు, లొకేషన్ డేటా ఆధారంగా వ్యక్తుల ప్రవర్తనా నమూనాలను రూపొందిస్తున్నట్లు వెలుగులోకి వచ్చింది.

### గోప్యత, పౌర హక్కులు, ప్రజాస్వామ్య విలువలు ప్రశ్నార్థకం?

కృత్రిమ మేధ సహాయంతో పౌరుల రాజకీయ అభిప్రాయాలను ముందుగానే అంచనా వేసే దిశగా చైనా చేస్తున్న ప్రయత్నాలు ప్రపంచవ్యాప్తంగా గోప్యత, పౌర హక్కులు, ప్రజాస్వామ్య విలువలపై కొత్త చర్చకు తెరలేపాయి. ఈ రోజు మీ మొబైల్‌లో చేసిన సెర్చ్, సోషల్ మీడియాలో పెట్టిన పోస్ట్, వాట్సాప్‌లో ఫార్వర్డ్ చేసిన మెసేజ్ కేవలం డేటానే కావచ్చు. కానీ రేపు అదే డేటా ఆధారంగా మీరు ముందు ముందు ఒక నిరసనకారుడు, ప్రభుత్వ విమర్శకుడు అయ్యే అవకాశముందని ఏఐ ముద్ర వేస్తే? చైనాలో వెలుగులోకి వచ్చిన ఈ కొత్త తరం నిఘా సాంకేతికత ప్రస్తుతం భారత్ సహా ఇతర దేశాలకు అందుబాటులో లేదనుకున్నా, డిజిటల్ పాలన వేగంగా విస్తరిస్తున్న ప్రస్తుత ప్రపంచంలో అది పెద్ద కష్టమేమీ కాదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఇది కేవలం చైనా కథ కాదని, డిజిటల్ యుగంలో ప్రతి పౌరుడి భవిష్యత్తుకు సంబంధించిన హెచ్చరిక అని అంటున్నారు. మాస్ సర్వైలెన్స్ (భారీ స్థాయి నిఘా వ్యవస్థ)కు కృత్రిమ మేధ జత అయితే జరిగేది ఇదే. ఒక వ్యక్తి ప్రభుత్వం వ్యతిరేకిగా మారకముందే అతడిని గుర్తించి పర్యవేక్షించే స్థాయికి ఈ టెక్నాలజీ తీసుకెళ్లే ప్రమాదం ఉంది. ప్రజలు ఏం చేస్తున్నారన్నది మాత్రమే కాదు.. భవిష్యత్తులో వారు ఏం చేయచ్చో ముందే అంచనా వేసే వ్యవస్థలను నిర్మించేందుకు చైనా ప్రయత్నిస్తోంది. ఇది నిఘా వ్యవస్థల్లో కొత్త దశ.

# ఆంక్షల చట్రంలో సిరప్‌లు

ఎంతో జాప్యం జరిగాక భారత ప్రభుత్వం ఒక మంచి నిర్ణయం తీసుకుంది. దగ్గుకు వాడే సిరప్‌లు ఇకపై వైద్యుల చీటి లేకుండా అమ్మరాదని ఔషధ దుకాణాలపై ఆంక్షలు తీసుకొస్తూ కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ నెల 9నే వెలువడిన ఆ నోటిఫికేషన్ మంగళవారం వెలుగులోకొచ్చింది. విదేశాలతో పోలిస్తే మన వైద్య ఆరోగ్యరంగం ఎన్నో సమస్యలు ఎదుర్కొంటున్నది. గ్రామీణ ప్రాంతాల్లో వైద్యుల కొరత చాలా ఎక్కువ. పట్టణాలు, నగరాల్లో ఈ సమస్య లేదు. గ్రామాల్లోనైనా, పట్టణాల్లోనైనా ఔషధ దుకాణాల కొరత మాత్రం ఉండదు. ప్రిస్క్రిప్షన్ లేకుండా ఎలాంటి ఔషధాలైనా విక్రయించే అలవాటు కూడా ఎక్కువే. ఈ వెసులుబాటు ఎంత వరకూ వచ్చిందంటే చిన్న చిన్న సమస్యలకు వైద్యుల్ని ఆశ్రయించటంకన్నా మందుల దుకాణంలో సమస్య చెబితే సరిపోతుందన్న అభిప్రాయం సామాన్య జనంలో స్థిరపడింది. పేదరికంవల్ల వైద్యుల దగ్గరకెళ్లే స్థోమత లేకపోవటం కూడా ఇందుకొక కారణం. విదేశాల్లో కేవలం కొన్ని రకాల విటమిన్ మాత్రలు, జలుబు మందులు మాత్రమే చీటి లేకుండా లభిస్తాయి. యాంటీ బయోటిక్స్, కొన్ని ఇతర ఔషధాలు కావాలంటే ప్రిస్క్రిప్షన్ ఉండాలి. అది కూడా ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ అయి ఉంటేనే విక్రయిస్తారు. ఇక దగ్గు మందు విషయానికొస్తే మనకు అంతర్జాతీయంగా చాలా చెడ్డపేరొచ్చింది. 2022లో పశ్చిమాఫ్రికా దేశమైన గాంబియాలో మన దేశంనుంచి దిగుమతైన దగ్గుమందు సేవించి 70 మంది చిన్నారులు మరణించారు. వీరిలో దాదాపు అందరూ మూత్ర పిండాలు పూర్తిగా దెబ్బతిన్నవారే. అదే సంవత్సరం ఉజ్బెకిస్తాన్‌లో కూడా ఈ కారణంగానే మరో 18 మంది పిల్లలు చనిపోయారు. అటుతర్వాత ఇండోనేసియా, మార్షల్ ఐలాండ్స్ వంటిచోట్ల భారతీయ దగ్గు మందుల నాణ్యతపై ప్రభుత్వాలు హెచ్చరికలు జారీచేశాయి. మన దేశంలోనూ సమస్యలు తలెత్తిన ఉదంతాలున్నాయి. నిరుడు అక్టో బర్‌లో మధ్యప్రదేశ్‌లో దగ్గుమందు వాడకంవల్లే 22 మంది పసిపిల్లలు ప్రాణాలు కోల్పో యారు. ఆ సిరప్‌లో డై ఇథిలీన్ గ్లైకాల్(డీఈజీ) అనే విషపూరిత పారిశ్రామిక ద్రావకం 45 శాతం ఉన్నట్టు తేలింది. వాస్తవానికి ఆ మందులో




అనుమతించదగ్గ పరిమితి కేవలం 0.1 శాతం మాత్రమే. అంటే పరిమితికి మించి వందల రెట్లు ఎక్కువుందన్న మాట! మన ఔషధరంగ నియంత్రణ వ్యవస్థలు పకడ్బందీగా లేవన్న విమర్శలు ఎప్పటి నుంచో ఉన్నాయి. మార్కెట్ రీసెర్చ్ ఫ్యూచర్(ఎంఆర్ఎఫ్) నివేదిక ప్రకారం 2024లో దగ్గు మందుల మార్కెట్ విలువ దాదాపు 27 కోట్ల డాలర్లు కాగా, అది యేటా 9.9 శాతం వృద్ధి రేటు సాధిస్తుందని అంచనా వేశారు. 2035 నాటికి ఇది మూడురెట్లు పెరుగుతుందని చెబుతున్నారు. కొత్త ఔషధాల తయారీ, దిగుమతులు, క్లినికల్ పరీక్షలు, ప్రమా ణాల రూపకల్పన కోసం మనకు కేంద్ర ఔషధ ప్రమాణాల నియంత్రణ సంస్థ (సీడీఎస్‌సీఓ) ఉంది. దీనికింద ఆరు జోనల్ కార్యాలయాలు, సబ్ జోనల్ కార్యాల యాలు, వీటికి అనుబంధంగా డ్రగ్ టెస్టింగ్ లాబొరేటరీలు ఉన్నాయి. ఇవిగాక రాష్ట్రాల స్థాయిలో ఔషధ నియంత్రణలున్నాయి. ఇన్ని రకాల వ్యవస్థలు ఉన్నా నాసిరకం మందులు మార్కెట్‌లోకి వస్తున్నాయి. ఇవి వైద్యసలహా లేకుండానే దుకాణదారుల దగ్గర లభ్యమవుతున్నాయంటే మనం ఎంత ప్రమాదకర స్థితిలో ఉన్నామో అర్థమవుతుంది. ఇదంతా కేంద్ర, రాష్ట్ర విభాగాల మధ్య సమన్వయం సరిగా లేకపోవటం వల్లనేనని చెబుతారు. మన దేశంలో 1,100 దగ్గుమందు ఉత్పాదక సంస్థలుండగా, తనిఖీ చేసిన 90 శాతం సంస్థల్లో నిబంధనలు ఉల్లంఘనలు కనబడ్డాయనీ, వాటిపై చర్యలు తీసుకుంటు న్నామనీ ఇటీవల డీసీజీఐ రాజీవ్ రఘువంశీ చెప్పారు. దగ్గు మందు మాత్రమే కాదు... యాంటీ బయోటిక్స్, నొప్పి నివారణ మాత్రలు, గర్భస్రావ మాత్రలు, నిద్ర మాత్రలు వగైరాల విషయంలోనూ నియంత్రణలు అవసరం. వైద్యుల సలహా లేకుండా వాడటంవల్ల పౌరుల ఆరోగ్యం తీవ్రంగా దెబ్బతింటోంది. ఆ సంగతి గ్రహించేలోగానే పరిస్థితి చేయిదాటుతోంది. గర్భస్రావ మాత్రలైతే మహిళల ప్రాణాలు తీస్తున్నాయి. కనుక మొత్తంగా ఔషధ రంగ వ్యవస్థను ప్రక్షాళన చేయటం అత్యవసరం.

Printed, Polished, Owned by BESTHA SHIVA RAMUDU & Printed UTTEJITA PRINTERS H.NO -801, BUDHAWAR PETA, KURNOOL, ANDHRA PRADESH - 518001.
APTEL2023/88704 & Published at D.No.4-458, PAIGEAR, NANDAVARAM, V&P. KURNOOLD.T. (A.P)-518343,CELL:9494741301.